News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 03 | సంచిక :183 | ఖమ్మం | ఆదివారం, ఆగస్టు 17, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad


# అవును... నేను చేసింది నేరమే!

- సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ కేసు...డాక్టర్ నమ్రత నేరాన్ని అంగీకరించారన్న పోలీసులు
- సృష్టి ఫెర్టిలిటీ కేసులో నేరం ఒప్పుకున్న డాక్టర్ నమ్రత
- సరోగసీ పేరుతో భారీ మోసానికి పాల్పడినట్లు అంగీకారం
- గర్భిణులకు డబ్బు ఆశచూపి శిశువుల కొనుగోలు
- ఒక్కో శిశువును రూ. 20 నుంచి 30 లక్షలకు విక్రయం
- విజయవాడ, విశాఖ, సికింద్రాబాద్‌లలో ఫెర్టిలిటీ సెంటర్లు
- గతంలోనూ పలు పోలీస్ స్టేషన్లలో కేసులు ఉన్నట్లు వెల్లడి



వివరాలు 2లో..

# ఆదిలాబాద్ వణికింది.. ములుగు మునిగింది..









- ములుగు జిల్లా గోవిందరావుపేటలో 22 సెం.మీ
- ఆదిలాబాద్ జిల్లా తాంసిలో 17 సెం.మీ.
- మంచిర్యాల జిల్లాలో గంటన్నరలో 12.5 సెం.మీ వర్షపాతం
- పొంగిపొర్లుతున్న వాగులు
- భూపాలపల్లిలో 19 గ్రామాలకు నిలిచిన రాకపోకలు
- ఐదు జిల్లాలకు రెడ్ అలర్ట్ : ఐఎండీ

రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో వర్షాలు దంచికొడుతున్నాయి. బంగాళాఖాతంలో అల్పపీడన ప్రభావంతో ఉత్తర తెలంగాణ జిల్లాలు వణికిపోతున్నాయి. శుక్రవారం నుంచి శనివారం ఉదయం వరకు రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో కుండపోతగా వాన కురిసింది. ముఖ్యంగా మన్యం జిల్లాలైన ఉమ్మడి ఆదిలాబాద్, ములుగు జిల్లాలు శనిఎారం అత్యంత భారీ వర్షాలతో అతలాకుతలమయ్యాయి. ఆదిలాబాద్ జిల్లాలో ఉదయం 6 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఆరు గంటల వ్యవధిలోనే కుంభవృష్టి కురిసింది. రాష్ట్రంలో అత్యధికంగా ములుగు జిల్లా గోవిందరావుపేటలో 22 సెం.మీ కురిసింది. ఆదిలాబాద్ జిల్లా తాంసిలో 17.3 సెం.మీ నమోదైంది. మంచిర్యాల జిల్లా కన్నెపల్లిలో ఉదయం 8-9.30 గంటల మధ్య కేవలం గంటన్నర వ్యవధిలో కుండపోతగా 12.5 సెం.మీ వాన కురిసింది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 560 ప్రాంతాల్లో భారీ వర్షాలు నమోదయ్యాయి. ఆదిలాబాద్ జిల్లా సిరికొండ, ఇంద్రవెల్లి, సాత్నాల, ఇచ్చోడ,

వివరాలు 2లో..



## ఎవరిపైనో కోపాన్ని ప్రదర్శించడానికి సీఎం కాలేదు

- వాళ్ల దుఃఖానికి నా గెలుపే చాలు
- అధికారంలో ఉన్నంతకాలం పేదల కోసమే పని చేస్తా
- పుస్తకావిష్కరణ సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



తనను గతంలో ఎవరో ఇబ్బంది పెట్టారనో... కష్టం, నష్టం కలిగించారనో... వారిపై కోపాన్ని ప్రదర్శించాలన్న ఆలోచనతో తాను సీఎం కాలేదని రేవంత్‌రెడ్డి స్పష్టంచేశారు. తాను ఎవర్నీ శత్రువుగా చూడనని, అలా చూడాలంటే వారికి ఆ స్థాయి ఉండాలన్నారు. "ఈ రోజు అధికారం వచ్చింది కదా అని గతంలో నన్ను ఇబ్బంది పెట్టినవారిని ఏదైనా చేయాలి కదా అని చాలామంది నాతో అంటుంటారు. కానీ, వాళ్ల దుఃఖానికి నా గెలుపే చాలు.

వివరాలు 2లో..

## జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ జెండా ఎగరాలి.. అభ్యర్థి ఎవరైనా కలిసి పనిచేయాలి



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. అభ్యర్థి ఎవరైనప్పటికీ పార్టీ విజయం కోసం అందరూ కలి సికట్టుగా పని చేయాలన్నారు. మినిస్టర్ క్వార్టర్స్ లో జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎర్రగడ్డ డివిజన్ బూత్ ఇన్ చార్జీలు, ముఖ్య నేతలతో ఆయన సమావేశం నిర్వహించారు. అజారుద్దీన్, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామి రెడ్డి, డెయిరీ ఫెడరేషన్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి, ఎన్ఎస్ యూ ఐ రాష్ట్ర అధ్యక్షుడు వెంకటస్వామి ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మా ట్లాడుతూ.. ఎర్రగడ్డ డివిజన్లో నేతలంగా ఐక్యంగా పని చేయాలన్నారు. డివిజన్ కో ఆర్డినేషన్ కమిటీ, బూత్ కో ఆర్డినేషన్ కమిటీలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

వివరాలు 2లో..

# కాంగ్రెస్‌లో బీజేపీ కోవర్టులు

## జగ్గారెడ్డి సంచలన వ్యాఖ్యలు

- ప్యాకేజీ తీసుకుని స్క్రిప్ట్ చదువుతారంటూ జగ్గారెడ్డి తీవ్ర ఆరోపణ
- ప్రతి పార్టీలోనూ కోవర్టులు ఉండటం సహజమని వ్యాఖ్య
- రాజగోపాల్ రెడ్డిని ఉద్దేశించే ఈ వ్యాఖ్యలని రాజకీయ వర్గాల్లో చర్చ



తెలంగాణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జ గ్గారెడ్డి సొంత పార్టీలోనే బీజేపీ కోవర్టులు ఉన్నారంటూ సంచలన ఆరోపణలు చేయడం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కొందరు నేతలు ప్యాకేజీలు తీసుకుని, ఎవరో రాసిచ్చిన స్క్రిప్ట్‌ను చదువుతున్నారని ఆయన తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రాజకీయాల్లో

వివరాలు 2లో..



## మార్వాడీలు మనలో ఒకరు.. వారిని వెళ్లగొట్టే హక్కు ఎవరికీ లేదు

- 'మార్వాడీ గో బ్యాక్', కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అంశాలపై స్పందించిన టీపీసీసీ చీఫ్
- బీసీ రిజర్వేషన్ల విషయంలో వెనక్కి తగ్గేది లేదన్న మహేశ్ కుమార్ గౌడ్
- రాజగోపాల్ రెడ్డి ఏ ఉద్దేశంతో మాట్లాడారో తెలుసుకుంటామని వెల్లడి

'మార్వాడీ గో బ్యాక్" అంశంపై, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యలపై తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. మార్వాడీలు మన దేశానికి చెందినవారని, వారంతా మనలో ఒకరని, అలాంటి వారిని వెళ్లగొట్టే హక్కు ఎవరికీ లేదని ఆయన స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తి లేదని ఆయన తేల్చి చెప్పారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యవహారంపై ఆయన స్పందిస్తూ.. రాజగోపాల్ రెడ్డి ఏ ఉద్దేశంతో

వివరాలు 2లో..

## అధికారులు అలర్ట్‌గా ఉండండి.. ఎలాంటి నష్టం జరగొద్దు



- తెలంగాణకు భారీ వర్ష సూచన.. అధికారులకు రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు
- పలు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం
- ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచాలని సూచన
- జలాశయాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఉండాలని సూచన

వివరాలు 2లో..

## అధర్మం ఎంత బలంగా ఉన్నా అది తాత్కాలికమే



- ప్రజలకు కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలిపిన జగన్
- ధర్మం నెమ్మదిగా ముందుకెళ్లినా అది శాశ్వతమని వ్యాఖ్య
- శ్రీకృష్ణుని జీవితం దీనికి నిదర్శనమని ట్వీట్

వివరాలు 2లో..

## ఉలిక్కిపడిన ధర్మవరం.. ఉగ్రసంస్థలతో లింకులపై నోరు విప్పని నూర్ మహమ్మద్



పాకిస్థాన్‌లోని ఉగ్రవాద సంస్థలతో ఫోన్‌లో చాటింగ్ చేస్తున్న శ్రీసత్యసా యి జిల్లా ధర్మవరం యువకుడు నూర్ మహ్మద్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. ఎన్ఐఏ, కౌంటర్ ఇంటెలి జెన్స్ నుంచి కీలక సమాచారం అందడంతో అప్రమత్తమైన ధర్మవరం పోలీసులు గత కొద్ది రోజులుగా అతనిపై నిఘాపెట్టారు. నిన్న రాత్రి నూర్ మహమ్మద్ ఇంటి పరిసరాల్లో రెక్కీ నిర్వహించారు. తెల్లవారుజామున డీఎస్పీ నర్సింగప్ప ఆధ్వర్యంలో పోలీసుల బృందం నిందితుడి ఇంటికి వెళ్లి సోదాలు చేశారు.

వివరాలు 2లో..

# ఆదిలాబాద్ వణికింది.. ములుగు మునిగింది..

- మొదటి పేజి తరువాయి

కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా దహెగాం, మంచిర్యాల జిల్లా భీమిని, నెన్నెల, జైపూర్ ప్రాంతాల్లో గంటల వ్యవధిలోనే భారీ వర్షం నమోదైంది. వర్షప్రభావిత ప్రాంతాల్లో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. ఆదిలాబాద్ పట్టణంలోని పలు ప్రాంతాలను వరద చుట్టుముట్టింది. సుభాష్‌నగర్‌లో ఓ ఇంటిపై చిక్కుకున్న నలుగురు కుటుంబ సభ్యులను ఎన్‌డీఆర్ఎఫ్ సభ్యులు తాళ్ల సాయంతో సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. జీఎస్ ఎస్టేట్, శాంతినగర్, రవీంద్రనగర్, వికలాంగులకాలనీ, టీచర్స్‌కాలనీ, లక్ష్మీనగర్ నీట మునిగాయి. కుమురం భీం జిల్లా కెరమెరి మండలంలో అనార్‌పల్లివాగు పొంగిపొర్లడంతో కరంజీవాడ, అంద్‌గూడ, బోరిలాల్‌గూడ, గోండుగూడ, లక్మాపూర్ గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. జైనథ్ మండలంలో తరోడా వాగు పొంగిపొర్లడంతో వంతెన దాటుతూ వాగులో చిక్కుకున్న లారీ డ్రైవర్లను జైనథ్ పోలీసులు తాళ్ల సాయంతో వెలుపలికి తీసుకొచ్చారు. బాసర క్షేత్రం వద్ద గోదావరి నీటిమట్టం అమాంతం పెరిగింది.

**ములుగుపై కుండపోత**

ఉమ్మడి వరంగల్‌లో ములుగు మండలం బుద్దారం రహదారిలోని రాళ్లవాగు ఉప్పొంగి అప్రోచ్ రోడ్డును ముంచెత్తడంతో పది గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. వెంకటాపురం మండలంలోని పలువాగులు ప్రమాదకరంగా ప్రవహించడంతో మూడు గ్రామాలకు రవాణా నిలిచిపోయింది. ఏటూరునాగారం మండలం దొడ్ల-మల్యాల, చెల్పాక-ఎలిశెట్టిపల్లి గ్రామాల మధ్య జంపన్నవాగు ఉద్ధృతితో రాకపోకలు స్తంభించాయి. ఆవలి ప్రాంతంలోని కొండాయి, మల్యాల, గోవిందరాజులకాలనీ, ఎలిశెట్టిపల్లి, కన్నాయిగూడెం మండలం ఐలాపురం గ్రామాలకు బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. వాజేడు మండలంలోని బొగత జలపాతానికి వరద ఉద్ధృతి తీవ్రంగా ఉండటంతో పర్యాటకుల సందర్శనను నిషేధించారు. గోవిందరావుపేట మండలం పస్రా-మేడారం మధ్య రాష్ట్రీయ రహదారిని బాంబులమోరీ వద్ద వరద ముంచెత్తడంతో రవాణా ఆగిపోయింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలంలో పెగడపల్లి కేశవాపూర్ మధ్యనున్న లోలెవెల్ కల్వర్టు పై నుంచి పెద్ద వాగు పొంగిపొర్లడంతో మార్గం బంద్ అయ్యింది. రెండు వాగులు ఉద్ధృతంగా ప్రవహిస్తుండటంతో సుమారు 19 గ్రామాల ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు.

**నేడు వర్ష హెచ్చరికలు ఇలా..**

రాష్ట్రంలో ఐదు జిల్లాలకు వాతావరణ శాఖ రెడ్ ఎలర్ట్ ప్రకటించింది. ఆదివారం ఈ జిల్లాల్లో 20 సెం.మీ.కి పైగా అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసింది. మరో తొమ్మిది జిల్లాలకు ఆరెంజ్ ఎలర్ట్, 11 జిల్లాలకు ఎల్లో ఎలర్ట్ ప్రకటించింది.

## అధికారులు అలర్ట్‌గా ఉండండి..

# ఎలాంటి నష్టం జరగొద్దు

రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తుండటంతో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్రెడ్డి ఆదేశించారు. నిజామాబాద్, సంగారెడ్డి, మెదక్, వికారాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ సూచనల క్రమంలో శనివారం (ఆగస్టు 16) ఉదయం ఉన్నతాధికారులతో మాట్లాడా రు.

వాతావరణ శాఖ అందించిన సమాచారం మేరకు, 15 జిల్లాల్లో అధిక వర్షపాతం, మిగతా జిల్లాల్లో సాధారణ వర్షపాతం నమోదైందని తెలిపారు. వర్షాల ప్రభావం ఎక్కువగా ఉండే జిల్లాల్లో ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను ముందుగానే మోహరించాలని, వారు కలెక్టర్లతో సమన్వయం చేసుకుంటూ సహాయక చర్యలు చేపట్టాలని తెలిపారు. తాజా పరిస్థితులపై అధికారులతో మాట్లాడినప్పుడు ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు. 'వాగులు, వంకలు పొంగే ప్రమాదం ఉన్నందున జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉంటూ, లోతట్టు ప్రాంతాల్లోని కుటుంబాలను సహాయక శిబిరాలకు తరలించాలి. నీటి పారుదల శాఖ అధికారులు రిజర్వాయర్లు, చెరువులు, కుంటల నీటి మట్టాన్ని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ నీటి విడుదలపై ముందుగానే కలెక్టర్లు, క్షేత్ర స్థాయి సిబ్బందికి సమాచారమివ్వాలి. పూర్తిగా నిండిన చెరువులు, రిజర్వాయర్ల వద్ద ఇసుక బస్తాలను ముందుగానే సిద్ధంగా ఉంచాలి. రోడ్లపై నీరు నిలిచిన ప్రాంతాల్లో, లోలెవల్ బ్రిడ్జిలు, కాజ్వేలపై నుంచి రాకపోకలు పూర్తిగా నిషేధించాలి. పోలీసులు, రెవెన్యూ అధికారులు వాటి సమీపంలో బారి కేడ్లు ఏర్పాటు చేసి పర్యవేక్షణ చేయాలి' అని అన్నారు.

**తక్షణమే స్పందించాలి**

'వర్షపు నీరు నిల్వ ఉండి దోమలు, ఇతర క్రిమికీటకాలు విజృంభించి అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున నగర, పురపాలక, గ్రామ పారిశుద్ధ్య సిబ్బంది ఎప్పటికప్పుడు శానిటేషన్ పనులు చేపట్టాలి. వైద్యారోగ్య శాఖ తగినంత మందులు అందుబాటులో ఉంచుకోవాలి. అవసరమైన చోట్ల వైద్య శిభిరాలు ఏర్పాటు చేయాలి. ప్రాణ, ఆస్తి, పశు నష్టం చోటుచేసుకోకుండా జాగ్రత్తలు వహించాలి. రెవెన్యూ, విద్యుత్, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ, వైద్యారోగ్య, పురపాలక, పోలీస్, అగ్ని మాపక శాఖలు, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలి. హైదరాబాద్ నగరంలో ప్రజల నుంచి వచ్చే వినతులకు జీహెచ్ఎంసీ, హైడ్రా, ఎస్డీఆర్ఎఫ్, అగ్నిమాపక శాఖ సిబ్బంది తక్షణమే స్పందించాలి' అని సీఎం రేవంత్అదేశించారు.

# అవును... నేను చేసింది నేరమే!

తెలుగు రాష్ట్రాల్లో సంచల నం సృష్టించిన సికింద్రాబాద్ సృష్టి ఫెర్టిలిటీ సెం టర్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ప్రధాన నిందితురాలైన డాక్టర్ నమ్రత, విచారణలో తన నేరాన్ని అంగీకరించినట్లు పోలీసులు వెల్లడించారు. సరోగసీ ముసుగులో ఆమె నడిపిన శిశువుల క్రయవిక్రయాల దందాకు సంబంధించిన షాకింగ్ నిజాలు ఆమె వాంగ్మూలంతో బయటపడ్డాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, డాక్టర్ నమ్రత ఒక వ్యవస్థీకృత నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసుకుని ఈ మోసాలకు పాల్పడ్డారు. సికింద్రాబాద్‌తో పాటు విజయవాడ, విశాఖపట్నంలోనూ ఫెర్టిలిటీ సెంటర్లను నిర్వహిస్తూ, సంతానం లేని దంపతులను లక్ష్యంగా చేసుకున్నారు. సరోగసీ ద్వారా పిల్లలను అందిస్తామని నమ్మించి, వారి నుంచి రూ. 20 లక్షల నుంచి రూ. 30 లక్షల వరకు భారీ మొత్తంలో డబ్బు వసూలు చేసినట్లు ఆమె అంగీకరించారు.

ఈ దందా కోసం ప్రత్యేకంగా ఏజెంట్లను నియమించుకుని, ఆర్థికంగా వెనుకబడిన గర్భిణులను గుర్తించేవారని విచారణలో తేలింది. వారికి డబ్బు ఆశ చూపి, ప్రసవం తర్వాత బిడ్డను తమకు అప్పగించేలా ఒప్పందాలు చేసుకునేవారు. అలా కొనుగోలు చేసిన శిశువులను, తమ వద్దకు వచ్చిన దంపతులకు సరోగసీ ద్వారా జన్మించినట్లుగా నమ్మించి అప్పగించేవారని డాక్టర్ నమ్రత తన నేరాంగీకార పత్రంలో పేర్కొన్నట్లు సమాచారం.

తనపై గతంలోనూ పలు పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదైన విషయాన్ని కూడా ఆమె ఒప్పుకున్నారని అధికారులు తెలిపారు. ఈ కేసులో మరింత లోతుగా దర్యాప్తు జరిపి, నెట్‌వర్క్‌లోని ఇతర సభ్యులను గుర్తించే పనిలో పోలీసులు నిమగ్నమయ్యారు.

# కాంగ్రెస్‌లో బీజేపీ కోవర్టులు

- మొదటి పేజి తరువాయి

కోవర్టుల వ్యూహం కొత్తేమీ కాదని, ప్రతి పార్టీలోనూ ఒకరిద్దరు ఇలాంటి వారు ఉండటం సర్వసాధారణమని జగ్గారెడ్డి అన్నారు. అయితే, అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీలోనే బీజేపీకి అనుకూలంగా పనిచేసే వారు ఉన్నారని ఆయన బాంబు పేల్చడం గమనార్హం. ఈ వ్యాఖ్యలు పార్టీలో అంతర్గతంగా ప్రకంపనలు సృష్టిస్తున్నాయి.

జగ్గారెడ్డి వ్యాఖ్యల వెనుక నిర్దిష్ట లక్ష్యం ఉందనే ప్రచారం జరుగుతోంది. ముఖ్యంగా, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని ఉద్దేశించే ఆయన ఈ ఆరోపణలు చేసి ఉంటారని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. గత కొంతకాలంగా రాజగోపాల్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, ప్రభుత్వ పనితీరును లక్ష్యంగా చేసుకుని బహిరంగంగా విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ నేపథ్యంలో, రేవంత్ రెడ్డిని ఇబ్బంది పెట్టే ప్రయత్నాలను అడ్డుకునేందుకే జగ్గారెడ్డి ఈ విధంగా స్పందించి ఉంటారని తెలుస్తోంది.

# ఎవరిపైనో కోపాన్ని ప్రదర్శించడానికి సీఎం కాలేదు

- మొదటి పేజి తరువాయి

నేను సీఎం కుర్చీలో కూర్చుని సంతకం పెడుతుంటే వారి గుండెల మీద గీత గీసినట్లే ఉంటుంది. నేను కర్మ సిద్ధాంతాన్ని ఎక్కువగా నమ్ముతా. మనం చేసుకున్నది మన వెంట వస్తుంది. ఎవరు ఎంత చేస్తే వారు అంత అనుభవిస్తారని నమ్ముతా. ప్రజలు నా భుజాల మీద పెద్ద బాధ్యత పెట్టారు. ఐదేళ్లో, పదేళ్లో... ఎంతకాలం అధికారంలో ఉంటే అంతకాలం పేదల కోసమే అధికారాన్ని ఉపయోగిస్తా" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ జీటీఎస్ కాలనీలోని జెన్‌కో సమావేశ మందిరంలో పాలమూరుకు చెందిన రచయిత శ్రీరామ్ రాసిన 'హసిత బాష్పాలు' పుస్తకాన్ని సీఎం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. "నేను వారానికొకసారైనా ఈ వారంలో ఏమైనా మంచి పనులు చేశానా అని ఆలోచిస్తా. అప్పుడప్పుడు అనుకున్న పనులు సమయానికి జరగకపోతే విసుగు, అసహనం, కోపం వస్తాయి. కోపం వచ్చినప్పుడు తక్కువ మాట్లాడుతూ... తక్కువ మందిని కలుస్తా. జిల్లా పరిషత్‌లో, శాసన మండలిలో, పార్లమెంటులో, అసెంబ్లీలో పనిచేసే అవకాశం తక్కువ సమయంలోనే నాకు వచ్చింది. దేవుడు ఇన్ని రకాలుగా అవకాశాలు ఇస్తున్నాడంటే సమాజానికి నా వైపు నుంచి చేయాల్సింది ఎంతో ఉందనే బాధ్యతతోనే సీఎం పదవిని నిర్వహిస్తున్నా. 2047 వరకు ప్రజల్లో ఉంటూ తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల వ్యవస్థ దిశగా తీసుకెళ్లేలా పనిచేస్తా.

**అభివృద్ధి అంటే అద్దాల మేడలు కాదు...**

భారత్ సమ్మిట్, ప్రపంచ సుందరి పోటీల సమయంలో తెలంగాణకు వచ్చిన విదేశీయులకు తాము కట్టిన సచివాలయం, కమాండ్ కంట్రోల్ కేంద్రం వంటివి చూపించారని, మీరేం చేశారని కొందరు నన్ను విమర్శించారు. కానీ, ఒక మేస్త్రీ రాసిన 'జయజయహే తెలంగాణ' గీతాన్ని 109 దేశాల నుంచి వచ్చిన సుందరీమణులతో పాడించా. ఇంతకంటే గొప్ప అవకాశం ఎవరికి వస్తుంది? ఇది నేను సాధించిన విజయం కాదా? కట్టడాలు ఎవరైనా కట్టవచ్చు. ఈ రోజు కొందరు అద్దాల మేడలు, రంగుల గోడలనే తెలంగాణ నమూనా అభివృద్ధిగా చెపుతున్నారు. అలాంటి అభివృద్ధికి నేను, అందెశ్రీ వ్యతిరేకం. పేదలు ఆత్మగౌరవంతో తలెత్తుకునేలా చూడాలి. వారి సొంతింటి కల నెరవేరడం ఆత్మగౌరవం. సన్న బియ్యంతో అన్నం తినడం ఆత్మగౌరవం. చాలామంది తాము ఉద్యమకారులమని, ఉద్యమాల నుంచి వచ్చామని చెప్పుకొంటారు. కానీ, నిజమైన ఉద్యమకారులు ఉద్యమాల నుంచి వచ్చామని చెప్పుకోరు. దానికి అందెశ్రీ ఉదాహరణ. ఉద్యమకారులమని చెప్పుకొనే కొద్దిమంది వ్యక్తులకు మాత్రం టీవీలు, పత్రికలు, రూ.వేల కోట్ల ఆస్తులు వచ్చాయి" అని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు.

రచయిత అందెశ్రీ మాట్లాడుతూ తాను ఒకప్పుడు కుటుంబ సమస్యలతో ఆత్మహత్య చేసుకోవాలనుకున్న సమయంలో పుస్తక రచయిత శ్రీరాం తనకు మార్గదర్శిగా నిలిచి ఆదుకున్నారని తెలిపారు. కార్యక్రమంలో పుస్తక రచయిత శ్రీరాం, సీఎం కార్యాలయ ముఖ్య కార్యదర్శి శ్రీనివాసరాజు, ప్రభుత్వ సలహాదారు డాక్టర్ నోరి దత్తాత్రేయుడు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

## మార్వాడీలు మనలో ఒకరు..

# వారిని వెళ్లగొట్టే హక్కు ఎవరికీ లేదు

- మొదటి పేజి తరువాయి

మాట్లాడారో తెలుసుకుంటామని వెల్లడించారు. ఈ వ్యవహారాన్ని క్రమశిక్షణ కమిటీ చూసుకుంటుందని తెలిపారు. తనకు మంత్రి పదవి ఇస్తామనే హామీతోనే పార్టీలో తిరిగి చేర్చుకున్నారని, తాను పార్టీలో చేరినప్పుడు ఇద్దరం అన్నదమ్ములం ఉన్నామనే విషయం తెలియదా అని రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. ఈ వ్యాఖ్యలపై టీపీసీసీ చీఫ్ పైవిధంగా స్పందించారు.

# ఉలిక్కిపడిన ధర్మవరం.. ఉగ్రసంస్థలతో లింకులపై నోరు విప్పని నూర్ మహమ్మద్

- మొదటి పేజి తరువాయి

అతను ధర్మవరం మార్కెట్ సమీపంలోని సల్మాన్ బిర్యానీ సెంటర్‌లో పనిచేస్తున్నాడు. నిందితుడిని పోలీసులు అరెస్టు చేయడంతో అక్కడి ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. నూర్.. పాకిస్థాన్ ఉగ్రవాద సంస్థల ప్రభావానికి లోనైనట్టు పోలీసుల ప్రాథమిక విచారణలో వెల్లడైంది. నిందితుడు

పాక్‌లోని ఉగ్రసంస్థలతో నిత్యం వాట్సాప్ చాటింగ్ చేస్తూ.. సుమారు 30 ఉగ్రవాద సంస్థల్లో సభ్యుడిగా ఉన్నట్టు గుర్తించారు. నిందితుడి ఇంట్లో కొన్ని సిమ్ కార్డులు, ఉగ్రవాదాన్ని ప్రేరేపించే పుస్తకాలు స్వాధీనం చేసుకున్న పోలీసులు వాటిని విశ్లేషిస్తున్నారు. సిమ్ కార్డులు ఎక్కడ కొనుగోలు చేశాడు? ఎలా వినియోగిస్తున్నాడు? ఒక్కో సిమ్ కార్డుతో ఎన్ని వాట్సాప్ గ్రూప్‌ల్లో సభ్యుడిగా ఉన్నాడు? ఏయే విషయాలపై చాటింగ్ చేశాడన్న విషయాలను పరిశీలిస్తున్నారు. ఫోన్ కాల్స్‌కు సంబంధించిన సమాచారం కోసం ఆయా సిమ్ నెట్ వర్క్ సంస్థల నుంచి సేకరించేందుకు అధికారికంగా మెయిల్స్ పెడుతున్నారు. సింధూర్ ఘటన తరువాత పాకిస్థాన్‌లోని తీవ్రవాద సంస్థలతో నూర్ మహమ్మద్ ఎక్కువ సార్లు మాట్లాడినట్టు సమాచారం. నిందితుడు నూర్ మహమ్మద్‌ను పోలీసులు ఉదయం నుంచి సాయంత్రం వరకు విచారించారు. నిందితుడి కుటుంబంలో తగాదాల కారణంగా భార్య.. నూర్ మహమ్మద్‌ను వదిలి వేరుగా ఉంటున్నట్టు పోలీసులకు సమాచారం అందింది. ఈ క్రమంలోనే తాడిపత్రిలో ఓ మహిళతో ఇతనికి వివాహేతర సంబంధం ఉన్నట్టుగా గుర్తించిన పోలీసులు.. ఆమె గురించి మధ్యాహ్నం వరకు విచారించారు. పాకిస్థాన్ తీవ్రవాద సంస్థలతో ఆ మహిళకు కూడా ఏమైనా సంబంధాలు ఉన్నాయా?అన్న కోణంలో ప్రశ్నించారు. మార్కెట్ సమీపంలోని సల్మా బిర్యానీ హోటల్ చుట్టపక్కల కూడా నిందితుడికి సంబంధించిన కొంత సమాచారాన్ని పోలీసులు సేకరించారు. నిందితుడు నూర్ పై పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసిన పోలీసులు, సాయంత్రం ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం కదిరిలో న్యాయమూర్తి ఎదుట హాజరుపర్చారు. నూర్ మహమ్మద్‌కు న్యాయమూర్తి ఈ నెల 29 వరకు రిమాండ్ విధించారు. అనంతరం నిందితుడిని ధర్మవరం పోలీసులు కడప జైలుకు తరలించారు. నూర్ మహమ్మద్‌ను విచారిస్తుండగానే ధర్మవరం ఎర్రగుంట కాలనీకి చెందిన రియాజ్ అనే ఆటో డ్రైవర్ భారతదేశానికి వ్యతిరేకంగా, పాక్‌కు అనుకూలంగా వాట్సాప్ డీపీ పెట్టుకున్న విషయాన్ని పోలీసులు గుర్తించారు. రియాజ్‌ను కుడా అదుపులోకి తీసుకొని డీఎస్పీ కార్యాలయంలో విచారిస్తున్నారు. అయితే, నూర్ మహమ్మద్‌కు, రియాజ్‌కు సంబంధాలున్నట్లు పోలీసులకు ఎలాంటి ఆధారాలు లభించలేదనేది సమాచారం.

# అధర్మం ఎంత బలంగా ఉన్నా అది తాత్కాలికమే

శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా వైసీపీ అధినేత జగన్ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఆసక్తికర ట్వీట్ చేశారు. అధర్మం ఎంత బలంగా ఉన్నా అది తాత్కాలికమని ఆయన పేర్కొన్నారు. ధర్మం ఎంత నెమ్మదిగా ముందుకెళ్లినా అది శాశ్వతం అని చెప్పారు. శ్రీకృష్ణుని జీవితం దీనికి నిదర్శనమని అన్నారు. ఈ కృష్ణాష్టమి మీకు శాంతిని, ప్రేమను, విజయాన్ని తీసుకురావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు.

# ష్యాలో ఓ పరిశ్రమలో భారీ అగ్నిప్రమాదం... 11 మంది మృతి

**రియాజాన్ ప్రాంతంలోని ఒక ఎలాస్టిక్ ప్లాంట్‌లో చెలరేగిన మంటలు**

**మాస్కోకు 250 కిలో మీటర్ల దూరంలో ఈ ప్రమాదం**

**గన్ పౌడర్ వర్క్ షాప్‌లో పేలుడుతో ప్రమాదం**

రష్యాలోని షిలోవ్‌స్కీ జిల్లాలో ఘోర అగ్నిప్రమాదం సంభవించింది. రియాజాన్ ప్రాంతంలోని ఒక ఎలాస్టిక్ ప్లాంట్‌లో మంటలు చెలరేగాయి. ఈ దుర్ఘటనలో 11 మంది మృతి చెందగా, 130 మందికి పైగా గాయాల పాలైనట్లు రష్యా అత్యవసర సేవల విభాగం అధికారులు వెల్లడించారు. మాస్కోకు 250 కిలోమీటర్ల దూరంలో ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్లాంట్ రష్యా రాజధాని మాస్కోకు ఆగ్నేయ దిశగా 250 కిలోమీటర్ల దూరంలో ఉన్న షిలోవ్‌స్కీ జిల్లా, రియాజాన్ ప్రాంతంలో ఉంది. ప్రమాదం జరిగిన వెంటనే అత్యవసర సిబ్బంది రంగంలోకి దిగి మంటలను అదుపు చేశారు. గాయపడిన వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు స్థానిక వర్గాలు పేర్కొన్నాయి. రష్యన్ వార్తా సంస్థ ఆర్ఐఏ వెల్లడించిన వివరాల ప్రకారం, ప్లాంట్‌లోని గన్ పౌడర్ వర్క్‌షాప్‌లో పేలుడు సంభవించినట్లు తెలుస్తోంది. ఈ పేలుడు కారణంగా మంటలు ఒక్కసారిగా వ్యాపించాయి. ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదని, దీనిపై పూర్తిస్థాయిలో దర్యాప్తు జరుగుతోందని అధికారులు తెలిపారు. ఈ ప్లాంట్‌లో నాలుగేళ్ల వ్యవధిలో ఇది రెండో అగ్నిప్రమాదం కావడం గమనార్హం. గతంలో 2021 అక్టోబర్‌లో జరిగిన ఘోర ప్రమాదంలో 17 మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయారు.


# భద్రాచలం వద్ద పెరుగుతున్న నీటి ఉద్ధృతి.. 29.6 అడుగులకు చేరిన నీటిమట్టం

భారీ వర్షాల కారణంగా గోదావరి నది ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. తెలంగాణ వ్యాప్తంగా కురుస్తున్న వర్షాలతో ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరద నీటి వల్ల భద్రాచలం వద్ద నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. శనివారం సాయంత్రానికి గోదావరి నీటి మట్టం 29.6 అడుగులు దాటి ప్రవహిస్తోంది. రెండు రోజుల క్రితం 16 అడుగుల మేర ఉన్న గోదావరి నీటి మట్టం క్రమంగా పెరుగుతూ 29 అడుగులు దాటింది.

ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరద నీటి వల్ల భద్రాచలం వద్ద ఇంకా నీటిమట్టం పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. భద్రాచలం వద్ద నదిలో స్నానమాచరించే భక్తులు నది లోపలకి వెళ్లకుండా ఒడ్డునే ఉండి స్నానమాచరించాలని ఆదేశాలు జారీ చేశారు. నది వద్ద లాంచీలు, పడవలు, గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచారు.

# రెడ్ అలర్ట్ లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.




- శనివారం సాయంత్రం మరియు రాత్రి భారీ వర్షం పడే అవకాశం.
- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 16,**వాతావరణ శాఖ తెలిపినట్లుగా, శనివారం (16.08.2025) సాయంత్రం మరియు రాత్రి సమయం లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ప్రస్తుతానికి పెద్ద వర్షపాతం లేనప్పటికీ, రాత్రికి వర్షాల తీవ్రత పెరిగే అవకాశముందని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, తెలిపారు. దీని నేపథ్యంలో జిల్లా రెడ్ అలర్ట్ లో ఉందని కలెక్టర్ పేర్కొని, అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండి వెంటనే గ్రామాలు, రైతులు, స్థానిక సిబ్బంది మరియు ప్రజలకు సమాచారాన్ని చేరవేయాలని ఆదేశించారు.
రైతులు ముఖ్యంగా సాయంత్రం తర్వాత వాగులు, పొలాలకు వెళ్లకూడదని హెచ్చరిస్తూ, ప్రజలు జాగ్రత్తలు పాటిస్తూ సురక్షితంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సూచించారు.
ప్రమాదాల సందర్భంలో లేదా సహాయం కావాలనిపించినప్పుడు, ఇప్పటికే ఏర్పాటు చేసిన కంట్రోల్ రూములను సంప్రదించవచ్చునని తెలిపారు.

**ప్రత్యేక కంట్రోల్ రూమ్ నంబర్లు:**
కలెక్టర్ ఆఫీస్, భద్రాద్రి కొత్తగూడెం ( పాల్వంచ),
08744-241950
93929 19743 (వాట్సప్)
**సబ్ కలెక్టర్ ఆఫీస్, భద్రాచలం**
08743-232444
93479 10737 (వాట్సప్)
**ఐ టి డీ ఏ, భద్రాచలం**
79952 68352
జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండి, ఏవైనా అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు పై నంబర్లకు సమాచారం ఇవ్వగలరని జిల్లా కలెక్టర్, భద్రాద్రి కొత్తగూడెం, కోరారు.

## 79వ స్వతంత్ర జెండా ఆవిష్కరణ చేసిన మొగిలిపాక నాయకులు.




**సి కె న్యూస్ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 16.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని మొగిలిపాక గ్రామంలో గ్రామ నాయకులు పాల్గొని 79వ స్వతంత్ర దినోత్సవ జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో అజామ్ బిక్షపతి ఖరీదు ఉమేష్ ఫయాజ్ మచ్చగిరి తిరుమలేష్ జహంగీర్ జహీర్ సలీం హలిష్ అమర్ రాజు పాల్గొన్నారు.

## నేషనల్ ర్యాంకర్ ను సన్మానించిన సామాజిక సేవా కార్యకర్త



**పలమనేరు, ఆగస్టు 16, సి కె న్యూస్:** పలమనేరు పట్టణానికి చెందిన, భాగీరథి లక్ష్మీపతి కుమారుడు శశి శ్రీనివాస్ అటు సీఎంఏ, సీఏ లో ఆల్ ఇండియా ర్యాంకులు సాధించిన విషయం తెలిసిందే.
చిన్నప్పటినుంచి చదువులో చురుకుగా ఉంటూ....పదవ తరగతి నుండి, ఏడుసార్లు జాతీయ ర్యాంకులు సాధించిన విద్యార్థి ప్రతిభను గుర్తించి....
పలమనేర్ సామాజిక సేవా కార్యకర్త, నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ క్రైమ్ కంట్రోల్ ఫోర్స్ నేషనల్ సెక్రెటరీ మధు మోహన్ రావు, ఈరోజు, ఆ అబ్బాయిని స్థానిక ఆంజనేయ స్వామి దేవస్థానంలో సన్మానించడం జరిగింది.
ఈ సందర్భంగా మధుమోహన్రావు మాట్లాడుతూ...పలమనేరు ఖ్యాతిని జాతీయస్థాయిలో తీసుకువెళ్లి, మూడుసార్లు కలకత్తాలో, ఒకసారి చెన్నైలో, మొన్నటికి మొన్న ఢిల్లీలో రాష్ట్రపతి వద్ద అవార్డు తీసుకున్న ఇటువంటి విద్యార్థిని, మంచి ప్యాకేజీలో సెలెక్ట్ అయిన విద్యార్థిని సన్మానించడం అదృష్టంగా భావిస్తున్నానని, చదువుతున్న విద్యార్థులందరూ...ఈ అబ్బాయిని రోల్ మోడల్ గా తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.
సామాజిక సేవ చేస్తున్న నేను, ఇకపై, ఈ విధంగా ర్యాంకులు తెచ్చుకున్న విద్యార్థులను సన్మానిస్తానని, ఈ సందర్భంగా మధుమోహన్రావు తెలియజేశారు.

## భద్రాద్రి జిల్లా నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు పులికంటి వెంకటేశ్వర్లు.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 16,**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు పులికంటి వెంకటేశ్వర్లు సమక్షంలో తెలంగాణ పంచాయతీ రాజ్ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం భద్రాచలం సమితి యూనిట్ నూతన కార్యవర్గము ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇందులో భాగంగా బూర్గంపాడు, భద్రాచలం, దుమ్ముగూడెం, చర్ల, మండలాలలో పనిచేస్తున్నటువంటి నాలుగో తరగతి ఉద్యోగులందరూ పాల్గొని ఈ క్రింది వారిని ఎన్నుకోవడం జరిగింది తెలియజేశారు.అధ్యక్షులుగా పెరుమాళ్ళ అజయ్ కుమార్, కార్యదర్శిగా కె సందీప్, అసోసియేట్ అధ్యక్షులుగా మడివి రత్తమ్మ, ఉపాధ్యక్షులుగా కే లక్ష్మయ్య, సహాయ కార్యదర్శిగా ఎన్ మోహన్ రావు, కోశాధికారిగా జి సుబాకర్, కో ఆప్షన్ సభ్యులుగా కే యూసుఫ్, మహిళా అధ్యక్షురాలుగా బి. అనిత, కార్యదర్శిగా ఎస్ స్వాతి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## షాద్ నగర్ పట్టణంలోని ఢిల్లీ వరల్డ్ స్కూల్లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**సి కే న్యూస్ షాద్ నగర్:ఆగస్ట్ 16:**
79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు షాద్ నగర్ పట్టణంలోని ఢిల్లీ వరల్డ్ స్కూల్ ప్రాంగణం దేశభక్తి జ్వాలలతో కళకళలాడింది.ప్రధానోపాధ్యాయురాల శ్రీమతి తులసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా, విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహభరితంగా జాతీయ గీతాన్ని ఆలపించారు.ఈ సందర్భంలో, లడఖ్లో జరిగిన రోడ్డు ప్రమాదంలో వీరమరణం పొందిన కొందుర్గ్ మండలం, తిరుమలిదేవినిపల్లి గ్రామానికి చెందిన నాయక్ నీరటి చంద్రశేఖర్ తల్లి, సతీమణి శ్రీమతి లాస్య ని ప్రత్యేక అతిథిగా ఆహ్వానించి ఘనంగా సన్మానించారు.విద్యార్థులు దేశభక్తి గీతాలు, నృత్యాలు, నాటికలతో ప్రేక్షకులను అలరించగా, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగ గాథలను స్మరించుకుంటూ ప్రేరణాత్మక ప్రసంగాలు వినిపించాయి. సభ అంతా "వందేమాతరం", "జైహింద్" నినాదాలతో మారుమోగింది.
చివరగా ప్రధానోపాధ్యాయురాలు తులసి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, మనకు లభించిన స్వాతంత్ర్యాన్ని కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత. విద్యార్థులు క్రమశిక్షణ, కృషి, సేవా భావంతో దేశ అభివృద్ధికి తోడ్పడాలి" అని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు,వారి తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## జన్మదినం సందర్భంగా అన్నదాన కార్యక్రమం

**అన్నదాన కార్యక్రమం నిర్వహించిన జాతీయ మానవ హక్కుల తెలంగాణ చైర్మన్ కాసాల నాగరాజ్**



**సి కే న్యూస్ హైదరాబాద్:ఆగస్టు 16:**పుట్టినరోజు పండుగ అంటే బర్త్డే వేడుకలు నిర్వహించడం, కేకులు కట్ చేయడం, భారీ సెట్టింగ్లు వేయడం, అనవసరమైన డబ్బులు వృధా చేయడం కంటే మానవత్వం గల హృదయంతో నిరుపేదలకు కూడా తమ వంతు సేవ చేయడం భగవత్ ప్రసాదంగా భావించవచ్చని జాతీయ మానవ హక్కుల తెలంగాణ చైర్మన్ కాసాల నాగరాజు మనస్ఫూర్తిగా నిరూపిస్తున్నారు. జాతీయ మానవ హక్కుల తెలంగాణ చైర్మన్ కాసాల నాగరాజు జన్మదిన శుభ సందర్భాన్ని పురస్కరించుకుని ముఖ్య అతిథులుగా కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్, బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన్న ప్రతాప్ లు హాజరయ్యారు. ఎంతో విశాలమైన హృదయంతో తన జన్మదిన సందర్భాన్ని పురస్కరించుకొని నిరుపేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సుమారు 100 మంది పాల్గొన్న ఈ కార్యక్రమంలో నిరుపేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం తన అదృష్టంగా భావిస్తున్నానని జాతీయ మానవ హక్కుల చైర్మన్ కాసాల నాగరాజ్ సంతోషం వ్యక్తం చేశారు. కాసాల నాగరాజు జన్మదిన సందర్భాన్ని పురస్కరించుకుని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ మాట్లాడుతూ సహృదయ భావంతో అందరికీ సేవ చేస్తూ జాతీయ మానవ హక్కుల చైర్మన్గా ఎంతోమందికి ఎన్నో రకాలుగా ఉపయోగపడుతూ, అంచెలంచలుగా తన అభివృద్ధికి తనే బాటలు వేసుకుంటూ తనకంటూ ఒక ప్రత్యేకతను ఏర్పరచుకుంటున్న కాసాల నాగరాజు ఇలాంటి మరెన్నో పుట్టినరోజులు విజయవంతంగా జరుపుకోవాలని, మరియు ఎంతోమంది నిరుపేదలకు తన సహాయ సహకారాలు , ప్రతి ఒక్కరికి తోడ్పాటు నందించి ఒక ఉన్నతమైన వ్యక్తిగా జీవనం కొనసాగించాలని, ఆయన జీవితాంతం సుఖసంతోషాలతో వెలుగొందాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ మానవ హక్కుల అధ్యక్షుడు డి సర్వేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ సగ్గు వేణుమాధవ్, ఉపాధ్యక్షుడు ఉపాధ్యక్షుడు అశోక్ ముదిరాజ్, శ్రీనివాసులు, యాదవ రెడ్డి, వ్యవహారాల ప్రతినిధి పర్సన్ డాక్టర్ కొమ్ము వెంకన్న బాబు, గండి మాధవి, సురేఖ, సింధు, మమత, గోమతి, వాసంతి, కవిత తదితరులు పాల్గొని కాసాల నాగరాజ్ కు ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## మర్యాదపూర్వకంగా కీసర స్టేషన్ ఎస్హెచ్ఓను కలిసిన ఎక్స్ కో ఆప్షన్ మెంబర్ ఆడమ్ షరీఫ్



**సి కె న్యూస్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్ :**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నాగారం మున్సిపాలిటీకి చెందిన ఎక్స్ కో ఆప్షన్ మెంబర్ ఆడమ్ షరీఫ్ కీసర పోలీస్ స్టేషన్ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన స్టేషన్ ఎస్హెచ్ఓ, పోలీస్ ఇన్స్పెక్టర్ ఆంజనేయులు ని మర్యాద పూర్వకంగా కలిసారు.ఈ భేటీ సందర్భంగా న్యాయనిర్ణయం, శాంతి భద్రతల పరిరక్షణపై చర్చలు జరిగాయి. స్థానికంగా శాంతి, సామరస్య వాతావరణం నెలకొనాలనే దృష్టితో ఈ సమావేశం నిర్వహించబడింది. ఇలాంటి పరస్పర సహకారంతో సాగే సమావేశాలు ప్రజలతో పోలీసుల మధ్య నమ్మకాన్ని పెంచుతాయని పేర్కొన్నారు.
అధికారులు మరియు ప్రజా ప్రతినిధుల మధ్య మంచి సంబంధాలు ఏర్పడితే, సమాజం మరింతగా అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## వలిగొండ మండల కేంద్రంలోని నూతన రేషన్ కార్డులు పంపిణీ.

పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి





**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 17.**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం కేంద్రంలోని దేవిశ్రీ గార్డెన్ ఫంక్షన్ హాలులో ఈరోజు బోనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై మండల పరిధిలోని కొత్త రేషన్ కార్డులకు అప్లై చేసిన లబ్ధిదారులకు 35 గ్రామ పంచాయతీల నుండి వచ్చిన లబ్ధిదారులకు స్వయంగా పంపిణీ చేసినారు.
ఆయన మీడియా ద్వారా మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వంలో రాలేని రేషన్ కార్డులు ఇందిరాగాంధీ ప్రభుత్వంలో రేషన్ కార్డులు వచ్చినాయి ఇందిరమ్మ ఇండ్లు వచ్చినాయి.
భారతదేశంలో ఏ రాష్ట్రంలో సన్నబియ్యం ఇంతవరకు ఏ ప్రభుత్వము ఇవ్వలేదు ఇవి గమనించాలని రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని మాట్లాడినారు వచ్చిన లబ్ధిదారులకు అన్నదానం రేషన్ డీలర్ మండలం అధ్యక్షులు పాశం స్వామి ఆధ్వర్యంలో డీలర్లు జాంగిర్ టేకుల సోమవారం బాల నరసింహ గొల్లపల్లి కేదార్ శ్రీను ఆరూరు బెలిదే శ్రీను లింగరాజు పల్లి తదితరులు ఏర్పాటు చేసినారు.
ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి ఎమ్మార్వో దశరథ ఎండిఓ జలంధర్ రెడ్డి రెవెన్యూ సిబ్బంది మండల నాయకులు బద్దం సంజీవరెడ్డి ఈతాప రాములు రేకల ప్రభాకర్ చెరుకు శివయ్య గౌడ్ మామిడి సత్తిరెడ్డి తుమ్మల శ్రీనివాస్ పలుసం సతీష్ గౌడ్ కేసిరెడ్డి నీరజ వెంకటేశ్వర్ రెడ్డి పులిపాలుపుల రాములు గౌడ్ రసూల్ జక్కజంగారెడ్డి రేసు బుచ్చిరెడ్డి బత్తిని సహదేవు కాసుల వెంకన్న కనుకల కిష్టయ్య పాశం సత్తిరెడ్డి బెలిదే నాగేశ్వర్ వంగాల అశోక్ గౌడ్ తదితరులు లబ్ధిదారులు పాల్గొన్నారు

# కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి



**సీకే న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్ :**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాప్రా ఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని జమ్మిగడ్డ లో కృష్ణాష్టమి సందర్భంగా నిర్వహించిన పూజ కార్యక్రమంలో అలాగే అన్నదాన కార్యక్రమం లో స్థానిక కార్పొరేటర్ శిరీష సోమ శేఖర్ రెడ్డి గారితో ముఖ్య అతిథిగా హాజరైన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ దృష్ట శిక్షణ శిష్ట రక్షణ కోసం ఈ భూమి మీద అవతరించిన అవతార పురుషుడు శ్రీకృష్ణ భగవానుడి జన్మదినం సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని ప్రజలందరికీ కృష్ణాష్టమి శుభాకంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ నాయకులు మహిపాల్ రెడ్డి, కుమార స్వామి ,మనెమ్మా ,శ్రీను గౌడ్, యకయ్య, గోలి శ్రీనివాస్ , తిరుమలయ్య కాలని వాసులు యాదవ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అభిమానంతో తన రక్తంతో మాజీ ప్రభుత్వ విప్ గొంగడి సునీత మహేందర్ రెడ్డి దంపతుల చిత్రం



**సి కె న్యూస్ ఆత్మకూర్ యం రిపోర్టర్ షేక్ అజీజ్**

ఆలేరు మాజీ శాసనసభ్యురాలు,మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత రెడ్డి గారి జన్మదినం సందర్భంగా వారి పై ఉన్న అభిమానంతో తన రక్తంతో గొంగిడి సునీత మహేందర్ రెడ్డి దంపతుల చిత్ర పాటలు వేయించిన...

బి,ఆర్,ఎస్ పార్టీ ఆలేరు టౌన్ సోషల్ మీడియా ఇన్చార్జ్ %వీణ% జమాల్ద

## శ్రీకృష్ణ జన్మాష్టమి జన్మదినం వేడుకలు ఘనంగా



**ఆగస్టు 16 ( సీ కే న్యూస్) చేగుంట:** చేగుంట మండల కేంద్రంలో గల స్థానిక శ్రీకృష్ణవేణి పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించబడినవి. శ్రీకృష్ణుడుగా తనిష్క్, రాధాగా నిషిత రెండవ తరగతి విద్యార్థులు, గోపిక వేషధారణలో విద్యార్థులు అందరినీ ఆకట్టుకున్నారు. పాఠశాల డైరెక్టర్ నాగరాజు మాట్లాడుతూ మా పాఠశాలలో ప్రతి సంవత్సరం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించుకుంటామని, శ్రీకృష్ణ జన్మాష్టమి హిందూధర్మం లో అత్యంత ప్రాముఖ్యత కలిగిన పర్వదినం అని, ఈ జన్మస్థమి నాడు ఉపవాసం ఉండి శ్రీకృష్ణుని పూజ చేస్తే మూడు జన్మల పాపాలు కూడా నశిస్తాయి అనే విశ్వాసం ఉందని అన్నారు. ఈ కృష్ణ జన్మాష్టమి నాడు మా విద్యార్థుల విద్యార్థులు వేషధారణలో అందరిని అలరిస్తారు అని అలాగే ఉట్టి కొట్టడం మొదలైన కార్యక్రమాలు నిర్వహించడం మాకు ఎంతో సంతోషాన్ని ఇస్తుందని అన్నారు. మా పాఠశాలలో ఉన్న విద్యార్థులకు ఈ పండుగ వచ్చిందంటే చాలు చాలా ఎంజాయ్ చేస్తారు అని అలాగే పిల్లల కోరిక మేరకు వారి తల్లిదండ్రులు కూడా మాకు సపోర్ట్ చేస్తున్నందుకు వారికి ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ నాగరాజు, రేణుక,లింగమూర్తి,, ప్రిన్సిపాల్ రామకృష్ణ,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు అందరు పాల్గొన్నారు.

## అహలే సున్నత్ జమాత్ (ఏ.యస్.జే.) నూతన కార్యవర్గం ఎన్నిక..






- చైర్మన్ గా యం.ఏ.రజాక్
- జిల్లా అధ్యక్షుడిగా షేక్ అబ్దుల్ కరీం ఎన్నిక..

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 16,**కొత్తగూడెం : అహలే సున్నత్వల్ జామాత్ (ఏ.యస్. జే.) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన కమిటీని సంఘం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం ప్రధాన కార్యదర్శి షేక్ యఖుబ్ ఖాద్రీ ఆధ్వర్యంలో కొత్తగూడెం పట్టణంలోని జిల్లా కార్యాలయం ఏర్పాటు చేసిన సమావేశంలో సభ్యులు నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ నూతన ఛైర్మన్ గా యం.ఏ. రజాక్, జిల్లా అధ్యక్షుడు గా షేక్ అబ్దుల్ కరీం ఖాద్రీ, ఉపాధ్యక్షులు గా మహమ్మద్ గౌస్ మోహినుద్దీన్, షేక్ యఖుబ్ ఖాద్రీ, ప్రధాన కార్యదర్శి గా మహమ్మద్ హుస్సేన్ ఖాన్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా మహమ్మద్ యూసఫ్, షేక్ అన్వర్ పాషా, మహమ్మద్ యాఖుబ్, కోశాధికారి గా సయ్యద్ యఖుబ్ ఉద్దీన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ గా మహమ్మద్ షమీ, జిల్లా అధికార ప్రతినిధి గా అడ్వకేట్ మహమ్మద్ సాదిక్ పాషా, కొత్తగూడెం పట్టణ అధ్యక్షుడు గా మహమ్మద్ దావూద్, ఉపాధ్యక్షులు గా మహమ్మద్ షఫి, మహమ్మద్ అస్లాం, చుంచుపల్లి మండల అధ్యక్షుడు గా మహమ్మద్ షకీల్, జిల్లా కమిటీ సభ్యులు గా మహమ్మద్ అక్తర్ పాషా, షేక్ నయీమ్ ఛీస్తీ, సెక్రటరీ జనరల్ గా మహమ్మద్ మహబూబ్ ఖాద్రీ, మహమ్మద్ అలీం ఉద్దీన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గం ఒక ఏడాది పాటు పదవి బాధ్యతల్లో ఉంటుందని ఏ.యస్.జే. చైర్మన్ యం.ఏ.రజాక్ తెలిపారు. జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్ కరీం ఆధ్వర్యంలో అహలే సున్నత్వల్ జామాత్ కమిటీ ఆధ్వర్యంలో ముస్లిం సమాజం అభ్యున్నతికి, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కి ఏ.యస్.జే. పని చేస్తుందని రజాక్ తెలియచేశారు.

## దరిపల్లి లో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**సికె న్యూస్ ప్రతినిధి**

స్థానిక ఖమ్మం రూరల్ మండలం సత్యనారాయణపురం కొత్తూరు గ్రామం శివారులో గల దరిపల్లి అనంత రాములు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (బీటెక్ ఎ పాలిటెక్నిక్ ఎ ఎంబీఏ ఎ ఎంటెక్) నందు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా,భక్తి ఉత్సాహంతో నిర్వహించారు. ఉదయం ప్రాంగణం భక్తి గీతాలతో మారుమ్రోగింది. ప్రధాన అతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ దరివల్లి కిరణ్ జెండా జెండా ఊపి ఉట్టి కొట్టే వేడుకలను ప్రారంభించారు.

ఈ వేడుకల్లో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని అందరికీ శుభాకాంక్షలు తెలిపారు.



ఈ వేడుకల్లో దరిపల్లి విద్యాసంస్థల అధినేత మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ దరిపల్లి కిరణ్, కళాశాల కరస్పాండెంట్ దరిపల్లి స్వాతి, కళాశాల అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ ఎం.చిరంజీవి, ఎన్ఎస్ఎస్ మరియు యుబిఏ కోఆర్డినేటర్ శిరీష, వివిధ విభాగాల అధిపతులు శ్రీను, వెంకట్రావు మానస, ప్రియాంక, పుల్లయ్య, రవికుమార్, రవి, కళాశాల సిబ్బంది ప్రసన్న, శ్రీనివాస్, శ్రావణి, మమత రహమతుల్లా, రాంబాబు, సాదిక్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయాలి.

**: జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 16,** అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. శనివారం చంద్రుగొండ మండలం బెండాలంపాడు గ్రామంలో కలెక్టర్ అధ్యక్షతన జిల్లా పోలీసు అధికారి రోహిత్ రాజు, అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ తో కలసి సంబంధిత శాఖల అధికారులతో విస్తృత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించబడింది. ఈనెల 21వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చంద్రుగొండ మండలంలోని బెండాలపాడు గ్రామంలో పర్యటించి, ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమాన్ని ప్రారంభించనున్న నేపథ్యంలో ఈ సమీక్షా సమావేశం నిర్వహించారు.

**కలెక్టర్ మాట్లాడుతూ–**

ముఖ్యమంత్రి పర్యటన విజయవంతంగా సాగేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. సభాస్థల నిర్మాణం, వేదిక రూపకల్పన, అతిథుల కూర్చునే సదుపాయాలు, పార్కింగ్ ఏర్పాట్లు, రవాణా, పారిశుధ్యం, తాగునీటి సదుపాయాలు, విద్యుత్ సరఫరా, వైద్య శిబిరం, అగ్నిమాపక సిబ్బంది, భద్రతా చర్యలు వంటి అంశాలను నిర్దేశిత సమయానికి పూర్తి చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా స్థానిక ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పోలీసు శాఖ ప్రత్యేక ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ముఖ్య మంత్రి పర్యటనకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు ఉన్నత ప్రమాణాలతో ఉండాలని, ఎక్కడా చిన్నపాటి లోపం చోటుచేసు కోకుండా శాఖల అధికారి స్థాయి నుండి ఫీల్డ్ స్థాయి సిబ్బంది వరకు జాగ్రత్తగా వ్యవహరించాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ, విద్యుత్ సరఫరా, తాగునీటి సదుపాయాలు నిరంతరంగా ఉండేలా చూడాలని సూచించారు.

**జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ –**

ముఖ్యమంత్రి పర్యటన సందర్భంలో సమగ్ర భద్రతా చర్యలు చేపడతామని, హెలిప్యాడ్ ప్రదేశంలో ముఖ్యమంత్రి కాన్వాయ్ మినహాయించి వేరే వాహనాలకు అనుమతి ఇవ్వకూడదని స్పష్టం చేశారు. ప్రతి విభాగం అధికారులు తమ తమ బాధ్యతలను సమయానికి పూర్తి చేసి, సమన్వయంతో పనిచేస్తే పర్యటనలో ఎటువంటి ఆటంకం కలగదని సూచించారు.

**ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ –**

%ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయడం అందరి బాధ్యత అని పేర్కొన్నారు. బెండాలపాడు గ్రామంలో జరిగే సభాస్థలి, హెలిప్యాడ్, వాహనాల పార్కింగ్ ఏర్పాట్లను కలెక్టర్, ఎస్పీతో కలిసి పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు శ్రద్ధ వహించాలని కోరారు.

అనంతరం కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యే కలిసి బెండాలపాడు, చంద్రుగొండ, దామరచర్ల, మద్దుకూరు గ్రామాలలోని సభాస్థలి, హెలిప్యాడ్, వాహనాల పార్కింగ్ ఏర్పాట్లను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు అవసరమైన సూచనలు చేశారు.

ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## కె హెచ్ ఆర్ ఫౌండేషన్ ద్వారా కూరెళ్ల ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫామ్ ను అందజేసిన మాజీ సర్పంచ్ భాష బోయిన ఉప్పలయ్య



**సి కె న్యూస్ ఆత్మకూర్ యం రిపోర్టర్ షేక్ అజీజ్** :కె హెచ్ ఆర్ ఫౌండేషన్ అధినేత దానశీలి, దయార్థ హృదయుడు, అయిన కొప్పుల హరిదీప్ రెడ్డి మేము కోరగానే ప్రాథమిక పాఠశాల కూరెళ్ళ విద్యార్థులకు 10,000 రూపాయల విలువగల స్పోర్ట్స్ యూనిఫామ్ ను కూరెళ్ళ మాజి సర్పంచ్ భాష బోయిన ఉప్పలయ్య ద్వారా స్వాతంత్ర దినోత్సవ నాడు అందజేయడం జరిగింది. పాఠశాల ప్రధనోపాధ్యాయులు కట్ట రమేష్ గారు మాట్లాడుతూవారి దానగణాని మా పాఠశాల విద్యార్థులు ఎల్లవేళలా గుర్తుంచు కుంటారని వారికి మాపాఠశాల విద్యార్థులు ,

ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు .ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ గడ్డం అశోక్ గారు మరియు ఎరుకల స్వామి భాష బోయిన పద్మ మరియు సంఘబంధం అధ్యక్షులు సారిక, మమత మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొంతం శ్రీను మరియు ఉపాధ్యాయులు అందరూ పాల్గొన్నారు

## వ్యక్తి అదృశ్యం... కేసు నమోదు చేసిన పోలీసులు...



**పెబ్బేరు ఆగస్టు16 (సి కే న్యూస్)**వ్యక్తి అదృశ్యమైన ఘటన పెబ్బేరు పోలీస్ స్టేషన్ లో చోటుచేసుకుంది.వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణానికి చెందిన ప్యారసాని సత్యనారాయణ అనే వ్యక్తి తమిళనాడులోని అరుణాచలం(తిరువన్నామలై) వెళున్నానని చెప్పి ఇప్పటివరకు ఇంటికి తిరిగిరాలేదు. ఈ విషయమై వారి కుటుంబ సభ్యులు పెబ్బేరు పోలీస్ స్టేషన్ లో ఈ నెల 12న ఫిర్యాదు చేశారు. పెబ్బేరు ఎస్ఐ యుగంధర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. పెబ్బేరు పట్టణానికి చెందిన పి.సత్యనారాయణ ఈనెల ఆగస్టు3వ తేదీన తిరువన్నామలై వెళ్తున్నట్లు ఇంట్లో చెప్పి గద్వాల్లో ట్రైన్ ఎక్కి వెళ్లాడు.5వ తేదీ వరకు ఇంట్లో వాళ్లతో ఫోన్లో టచ్ లో ఉన్నాడు.ఆ తరవాత అందుబాటులోకి రాలేదు. అతడు రెగ్యులర్ గా తీర్థయాత్రలకు వెళ్తూ వస్తూ ఉంటాడు. ఈ క్రమంలోనే తిరిగివస్తాడు కదా అని కుటుంబ సభ్యులు అనుకున్నారు. కాని రాకపోవడంతో ఈ నెల 12న అతడి తల్లి సుశీలమ్మ పెబ్బేరు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నా ఆచూకీ లభించడంలేదు. ఎవరికైనా ఇతడు కనిపిస్తే ఫోన్ నంబర్లు : 96718862305, 9381944500, 8712670624లను సంప్రదించాలని కోరారు.

## మాజీ ఎమ్మెల్యే సునీతకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన టి జె యు జిల్లా అధ్యక్షుడు షానూర్ బాబా



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :**మాజీ ప్రభుత్వ విప్ ఆలేరు మాజీ శాసనసభ్యులు గొంగిడి సునీత మహేందర్రెడ్డి జన్మదిన సందర్భంగా వారికి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా

వారితోపాటు జర్నలిస్టు బురాన్, మల్లేష్, నరేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## లిటిల్ స్కాలర్స్ గ్రామర్ పాఠశాలలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు...



**పెబ్బేరు ఆగస్టు16 (సి కే న్యూస్)**పెబ్బేరు మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల్లో శనివారం శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.శ్రీ కృష్ణాష్టమి పురస్కరించుకుని పాఠశాలలో వివిధ సాంస్కృతి కార్యక్రమాలు ఉట్టి కొట్టే కార్యక్రమం వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. మండల కేంద్రంలోని లిటిల్ స్కాలర్స్ గ్రామర్ స్కూల్ పాఠశాలలో నిర్వహించిన శ్రీకృష్ణాష్టమి అందరినీ ఆకట్టుకున్నాయి. పిల్లల వివిధ రూపాలలో వేసిన వేషధారణ అమితంగా ఆకట్టుకున్నాయి. పాఠశాలకు చెందినటువంటి చిన్నారులు వివిధ గోపికలు కృష్ణుడి యొక్క వేషాలను ధరించి చూపులను విశేషంగా ఆకట్టుకున్నాయి.కార్యక్రమంలో లిటిల్ స్కాలర్స్ గ్రామర్ పాఠశాల డైరెక్టర్ ప్రభావతి మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు

# పాలకుల నిర్లక్ష్యానికి ఇంకెంతమంది బలి కావాలి.?

- "ఇర్ప లక్ష్మిది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యే.. ఆదివాసీ నవనిర్మాణ సేన జిల్లా అధ్యక్షులు కుంజ మహేష్"
- "చని పోయిన కుటుంబాన్ని పరామర్శించని ఎమ్మెల్యే..."
- "వేల కోట్ల రూపాయల గిరిజన ఉప ప్రణాళిక నిధులు ఏమవుతున్నాయి...?"
- "లక్ష్మి పురం గ్రామానికి మౌలిక సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన మహేష్..."
- "బ్రిడ్జి లేక పోవడం కారణంగానే ఆదివాసీ మహిళ మరణం.."
- "పది లక్షలు ఎక్స్ గ్రేసీయా చెల్లించాలని డిమాండ్.."



"సీకే న్యూస్ వెంకటాపురం మండలం ముల్తాని.."వెంకటాపురం మండల కేంద్రంలో గిరిజన మహిళ ఆకస్మిక మృతి విషయమై ఇర్ప లక్ష్మిది ప్రభుత్వ హత్య అని ఆదివాసీ నవనిర్మాణ సేన జిల్లా అధ్యక్షులుకుంజ మహేష్ రాష్ట్ర ప్రభుత్వం పైన తీవ్ర స్థాయిలో ఆరోపించారు. లక్ష్మి పురం నుండి మొట్ల గూడెం, రాచపల్లి, వెంకటాపురం వెళ్లే దారిలో వాగు ఉందని అన్నారు. ఈ వాగుకు బ్రిడ్జి కట్టక పోవడం వల్ల వాగు దాటే క్రమంలో ఆదివాసీలు వరదలో కొట్టుకొని పోయి చనిపోతున్నట్లు తెలియజేసారు. శనివారం ఆదివాసీ నవనిర్మాణ సేన జిల్లా అధ్యక్షులు కుంజ మహేష్ లక్ష్మి పురం గ్రామాన్ని సందర్శించారు. చనిపోయిన లక్ష్మి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అనంతరం గ్రామ ఆదివాసీలతో మాట్లాడినారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే ఇర్ప లక్ష్మి చనిపోయిందని అన్నారు. పాలకుల నిర్లక్ష్యానికి ఇంకా ఎంతమంది ఆదివాసీలు బలి కావాల్సి వస్తుందో అని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు . విధి నిర్వహణ లోనే వాగు దాటు తూ ఉండగా లక్ష్మి చనిపోయినందున ఆమె కుటుంబానికి ప్రభుత్వం పది లక్షల రూపాయలు ఎక్స్ గ్రేసీయా చెల్లించాలని డిమాండ్ చేశారు. లక్ష్మి చనిపోయి నాలుగు రోజులు అయిన స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, ఐటీడీఏ పి ఓ కుటుంబాన్ని పరామర్శించి అండగా నిలవక పోవడం సిగ్గు చేటు అన్నారు. ఆదివాసీల చావులు వీధి కుక్కల చావుల కంటే హీనంగా ఉన్నాయని మండిపడ్డారు. ఆదివాసీలు వాగులు దాటుతూ చనిపోవడం ప్రజా పాలనా లక్ష్యమా.. అని ప్రశ్నించారు. వెంకటాపురం మండలానికి ఐదు కిలోమీటర్లు దూరం లో ఉన్న లక్ష్మి పురం ఆదివాసీ గూడెం ఏ రకంగాను అభివృద్ధి కి నోచుకోలేదని ఆయన అన్నారు. లక్ష్మి పురం గ్రామానికి చెందిన ఇర్ప లక్ష్మి ఆశా వర్కర్ గా పని చేస్తోందని అన్నారు. బుధవారం ఆమె తన విధులు నిర్వర్తించు కోని ఇంటికి వస్తున్న క్రమంలో గ్రామానికి అనుకోని ఉన్న పాలెం వాగు దాటుతూ అదుపు తప్పి నీళ్లలో పడి పోయి చనిపోయినట్టు కుటుంబ సభ్యులు తెలుపు తున్నారని ఆయన అన్నారు. కొంతమంది అధికారులు లక్ష్మి మరణాన్ని వక్రీకరిస్తూ ఉన్నట్టు ఆయన ఆగ్రహం వ్యక్తం చేసారు. లక్ష్మి పురం గ్రామం చుట్టూ వాగులు ఉన్నాయని అన్నారు. రోడ్డు మార్గం కూడా లేదని అన్నారు. వర్షాకాలం వస్తే బాహ్య ప్రపంచానికి దూరంగా ఉంటున్నామని ఆదివాసీలు తమ గోడు చెప్పు కుంటున్నారని అన్నారు. ఈ గ్రామం లో ప్రాథమిక పాఠశాల లేదన్నారు. ఆదివాసీ బిడ్డలను దశాబ్దాలుగా విద్యకు దూరం చేస్తూ ఉన్నారని ప్రభుత్వం పై మండిపడ్డారు. ఏటూరునాగారం ఐటీడీఏ అధికారులు ఆదివాసీల సమస్యలను గుర్తించడం లో అలసత్వం వహిస్తూ ఉన్నారని అన్నారు. ఆదివాసీ గూడెలకు విద్య, వైద్యం, త్రాగు నీరు సాగు నీరు వంటి మౌలిక వసతులు కల్పించడం లో గిరిజనాభివృద్ధి సంస్థ విఫలం అవుతోంది విమర్శ చేశారు. కోట్ల రూపాయల జీతాలు ప్రతి నెల చెల్లిస్తూ .. ప్రాజెక్ట్ అధికారిగా ఐఏఎస్ లను పెట్టినా ప్రయోజనం శూన్యం అన్నారు. రాష్ట్రం లో ఇప్పటి వరకు గిరిజనాభివృద్ధి శాఖా మంత్రిని కేటాయించక పోవడం సిగ్గు చేటన్నారు. ఈ ఏడాది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 12 వేల కోట్ల రూపాయలు గిరిజన సబ్ ప్లాన్ నిధులు కేటాయించి నట్టు ఆయన పేర్కొన్నారు. కేటాయింపులు తప్ప ఖర్చు పెట్టేది శూన్యం అన్నారు. స్వతంత్రం వచ్చి 79 ఏళ్ళు గడుస్తున్న ఆదివాసీ గూడెల్లో అభివృద్ధి జాడ దొరకడం అసాధ్యం అన్నారు. ప్రభుత్వానికి ఆదివాసీల పట్ల ఏ మాత్రం చిత్త లేదని విమర్శించారు. ఏళ్ల తరబడి లక్ష్మి పురం గ్రామ ఆదివాసీ బిడ్డలు విద్యకు దూరం అవ్వడానికి కారణం ప్రభుత్వం ఐటీడీ ఏ అధికారులే కారణం అన్నారు. ప్రజా పాలన.. బంగారు తెలంగాణ.. అభివృద్ధి చెందుతోంది ఇండియా.. అని పాలకులు ఇచ్చే నినాదాలు ఈ దేశ ములవాసులు అయిన ఆదివాసీలకు వర్తించవు అని పేర్కొన్నారు. కార్యక్రమం లో కంతి శంకర్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు..

# ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలిపిన మెండి కమల



అమలాపురం సి కే న్యూస్ ఆగస్టు 16 :రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నికల హామీలలో ఇచ్చిన సూపర్ సిక్స్ లో ఒక భాగమైన శ్రీ శక్తి మహిళల ఉచిత బస్సు ప్రయాణం పథకం స్వాతంత్ర దినోత్సవం రోజున ప్రారంభించడం, మహిళల్లో మంచి స్పందన రావడం ఆనందదాయకమని ఇది కూటమి ప్రభుత్వంపై మహిళలకు ఉన్న నమ్మకానికి నిదర్శనమని రాష్ట్ర అంగన్వాడీ డ్వాక్రా సాధికార ఆర్గనైజింగ్ సెక్రటరీ మెండి కమల అన్నారు. మహిళలకు ఆర్థిక స్వాతంత్రం స్త్రీ శక్తి పథక లక్ష్యమని , ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయమని కమల అన్నారు. స్త్రీల ప్రయాణానికి ఆర్టీసీ బస్సు భద్రతకు ఒక వరమని, అద్భుత పథకంగా ఆమె అభిమానించారు. ఎన్నికల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కృష్ణార్జునలు వలె ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నారని అభివృద్ధితో పాటు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసి రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్ దిశగా నడిపిస్తున్నారని కమల అన్నారు. ఉచిత బస్సులు పల్లె వెలుగు, అల్ట్రా పల్లే వెలుగు, సిటీ ఆర్డి నర్ ,మెట్రో ఎక్స్ ప్రెస్ , ఎక్స్ప్రెస్ సర్వీసులు బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణం చేయవచ్చునని అని తెలిపారు. మహిళలు అంతా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలు తెలియ చేస్తున్నారని ఆమె చెప్పారు.

# కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర గవర కార్పోరేషన్ డైరెక్టర్...





చోడవరం సి కే న్యూస్ :చోడవరం మండలం గంధవరం లో కృష్ణాష్టమి వేడుకలు గనముగా జరిగాయి ఉదయం నుంచి స్వామి వారి గుడి భక్తులతో కిట కిటకిట్లాడింది ఎంతో మంది చిన్న పిల్లలు శ్రీకృష్ణుడు వేషధారణలో అలరించారు, కోలాటం, తప్పిటగుళ్ళు, తొడపెద్దుసేవల అలరించారు, మధ్యాహ్నం అన్నసమారాధన కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమం లో భక్తులు పాల్గొని అన్న ప్రసాదాలు స్వీకరించారు,ముఖ్య అతిధిగా రాష్ట్ర గవర కార్పోరేషన్ డైరెక్టర్ బొడ్డేడ నాగ గంగాధర్ గ్రామ పెద్దలు పార్టీ పెద్దలతో కలిపి స్వామివారిని దర్శించుకొని అన్నసమారాధనలో పాల్గున్నారు....

# రాయపురాజుపేట పిఎసిఎస్ అధ్యక్షులు, డైరెక్టర్ల ప్రమాణ శ్రీకారం..

పాల్గొన్న ఎమ్మెల్యే....





చోడవరం సి కే న్యూస్ :చోడవరం మండలం రాయపురాజు పేట, నర్సాపురం, శేమునాపల్లి మూడు గ్రామాలకు ఉమ్మడి పిఎసిఎస్ కో– ఆపరేటివ్ బ్యాంక్ అధ్యక్షులుగా బొడ్డేడా వెంకట అప్పారావు, డైరెక్టర్లు గా దాడి. కృష్ణ, తెలుగుచర్ల మహేష్ ఎన్నికయ్యారు వీరి ప్రమాణ శ్రీకారం ఎమ్మెల్యే చేతుల మీదగా జరిగింది బ్యాంకు సిబ్బంది సి ఈ ఓ మళ్ళా సంతోష్ రావు, క్యాష్ ఇయర్ రోహిణి అద్వర్యం సంతకాలు చేసి పేపర్స్ అందచేశారు,అనంతరం వీరిని పిఎసిఎస్ లో గ్రామ పెద్దలు సమక్షంలో సత్కరించటం జరిగింది.దినికి ఎమ్మెల్యే తో పాటు అతిథిగా రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేడా. నాగ గంగాధర్, రాయపురాజుపేట సర్పంచ్ రామానాయుడు, ఎంపీటీసీ నాయుడు,కర్రీ కృష్ణ,శేమునాపల్లి ఎక్స్ సర్పంచ్ జయప్రకాష్, తెలుగుదేశం పార్టీ నాయకుడు దాడి. రమేష్,జనసేన పార్టీ నాయకులు యల్లపు సురేష్, ప్రశాంత్,తదితర నాయకులు పాల్గున్నారు....

# కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే అదీప్ రాజ్ , వైసీపీ రాష్ట్ర కార్యదర్శి పైలా శ్రీనివాసరావు.





పరవాడ సి కే న్యూస్ : మండలం నాయుడుపాలెం పంచాయతీ గొల్లపేట గ్రామంలో ఉన్న శ్రీకృష్ణ దేవాలయంలో జరిగిన కృష్ణాష్టమి వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే అదీప్ రాజ్, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి పైలా శ్రీనివాసరావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారికి పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అదీప్ రాజ్ మాట్లాడుతూ శ్రీ కృష్ణ జన్మాష్టమి పర్వదినం సందర్భంగా ఇక్కడికి రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రజలందరికీ కృష్ణాష్టమి శు భాకాంక్షలు తెలియజేశారు . ఆ శ్రీకృష్ణ భగవానుడు ప్రతి కుటుంబాన్ని ఆనందంతో, ఆరోగ్యంతో, ఐశ్వర్యంతో ఆశీర్వదించాలని మనసారా కోరుకుంటున్నామన్నారు. గీతాసారంతో జీవితసారం చెప్పిన శ్రీకృష్ణ పరమాత్ముడిని స్మరించుకోవడం అంటే మన కర్తవ్యాన్ని మనం గుర్తుచేసుకుని ముందుకు సాగడమేనన్నారు . ఏ విషయంలో అయినా మనకు స్ఫూర్తినిచ్చే శ్రీ కృష్ణ తత్వాన్ని సరిగ్గా అర్థం చేసుకుంటే ప్రతి అంశంలో మనం విజయం సాధించవచ్చున్నారు. కృష్ణాష్టమి సందర్భంగా ఆ నీలమేఘశ్యాముని కృపా, కటాక్షం , ఈ ప్రాంత ప్రజలందరికీ సదా ఉండాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయుడుపాలెం సర్పంచ్ కుంద్రాపు వరలక్ష్మి సీతారామయ్య , మండల వైసిపి పార్టీ అధ్యక్షులు కోన రామారావు, వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రాము నాయుడు, వై.సి.పి నాయకులు పైల అప్పుల నాయుడు, పెందుర్తి నియోజకవర్గ బూత్ కమిటీ కన్వీనర్ వెన్నెల సన్యాసిరావు, 11 వార్డు మెంబర్ సారిపల్లి సోము నాయుడు, సారిపల్లి నేస్తాలు, ముత్యాల నాయుడు మాస్టారు,ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ వార్నింగులు. ఎవరూ పట్టించుకోవట్లేదా ..!



రాజకీయాల్లో ఉన్న నాయకులు విమర్శలు, ప్రతివిమర్శలు చేయడం తప్పుకాదు. కానీ, లెక్క పత్రం లే కుండా... చేసే విమర్శలను ఎవరూ హర్షించరు. పైగా.. బలమైన కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేసే ముందు మరింత ఆలోచించుకుని వ్యవహరించాలి. ఒక మాట అంటే.. నాలుగు మాటలు ఎదురు వచ్చే పరిస్థితి వైసీపీకి ఎదురవుతోంది. ఈ విషయాన్ని నాయకులు లైట్ తీసుకుంటున్నారో.. లేక.. ఏం జరుగు తోందో తెలియదు కానీ, వైసీపీ నేతలు చేస్తున్న విమర్శలు గాలి వాటంగా ఉన్నాయన్న విమర్శలు వస్తు న్నాయి. పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికలకు సంబంధించి మాజీ మంత్రి అంబటి చేసిన వ్యాఖ్య లు బూమరాంగ్ అయ్యాయి. ఎక్కడో వేరే రాష్ట్రంలో జరిగిన ఎన్నికల రిగ్గింగ్ దృశ్యాలను ఇక్కడ జరిగినట్టు గా ఆయన పోస్టు చేయడం.. వాటికి వ్యాఖ్యానాలు కూడా జోడించడం.. పార్టీని అభాసుపాల్జేసింది. ఈ పరి ణామాలపై పార్టీ అంతర్మథనం చెందే పరిస్థితి వచ్చింది. కానీ.. అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయిం ది. ఈ ఒక్కటే కాదు.. ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించకుండానే.. ఈ పథకం ఫెయిల్ అయిందంటూ .. వైసీపీ సోషల్ మీడియాలో ప్రచారం చేశారు.కానీ, సీఎం చంద్రబాబు స్త్రీ శక్తి పథకాన్ని ప్రారంభించిన తర్వాత.. మహిళలు సంతోషం వ్యక్తం చేశారు. దీంతో వైసీపీ నేతలు అప్పటి వరకు చేసిన విమర్శలు గాలికి కొట్టుకుపోయాయి. నిజానికి ఏదైనా పథకంపై విమర్శలు చేయాలని అనుకున్నప్పుడు ఖచ్చితమైన లెక్కలు వేసుకుని ముందుకు సాగాలి. ఆధారాలతో ముందుకు రావాలి. లేకపోతే.. ఏ పార్టీకైనా ఇబ్బందులు తప్పవు. అసలే వైసీపీపై ఇంకా ఇంకా వ్యతిరేకత ను పెంచే క్రమంలో కూటమి ప్రభుత్వం దూకుడుగా ముందుకుసాగుతోంది. 11 సీట్లే వచ్చాయి కదా.. అని వైసీపీని వదిలి పెట్టడం లేదు.ఈ నేపథ్యంలో వైసీపీ వేసే ప్రతి అడుగూ కీలకంగా మారాల్సిన అవసరం ఉందని సీనియర్లు చెబుతున్నా రు. ఏదో మీడియా ముందుకువ చ్చి అన్నామంటే అన్నాం అన్నట్టుగా విమర్శలు చేస్తే.. ప్రయోజనం ఉండకపోగా.. పార్టీకి మరింత చేటు వస్తుందని కూడా చెబుతున్నారు. పార్టీ అధినేత జగన్ సైతం.. ఎలాంటి ఆధారాలు లేకుండా చేస్తున్న విమర్శలను ఈ సందర్భంగా పలువురు గుర్తు చేస్తున్నారు. ఉభయ గోదావరి జిల్లాల్లో ఇటీవల వర్షాలకు పొలాల్లోకి నీరు చేసింది. ఆ వెంటనే కలెక్టర్‌రైతులకు పరిహారం ఇచ్చేశారు. మరి ఈవిషయం తెలిసో.. తెలియకో జగన్ విమర్శలు చేశారు. కానీ, అవి విఫలమయ్యాయి. ఇలా.. వైసీపీ చేస్తున్న పనులు ఆ పార్టీకి ఎదురు తిరుగుతున్నాయన్న చర్చ జోరుగా సాగుతుండడం గమనార్హం.

# భారత్ పై ట్రంప్ పగటి కలలు ఎప్పటికీ నెరవేరవు



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల భారత్, రష్యా దేశాల మధ్య చమురు వ్యాపారంపై చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశమయ్యాయి. రష్యాకు పెద్ద కొనుగోలుదారు అయిన భారత్ ఆ దేశానికి దూరమైందని ట్రంప్ పేర్కొన్నారు. కానీ, గణాంకాలు మాత్రం దీనికి విరుద్ధంగా ఉన్నాయి. జాతీయ ప్రయోజనాల ఆధారంగా భారత్ తన విధానాలను రూపొందించుకుంటుందనే వాస్తవాన్ని ఈ వ్యాఖ్యలు విస్మరించాయి.

**ట్రంప్ వ్యాఖ్యలు**

ట్రంప్ తన ఒక ఇంటర్వ్యూలో "భారత్ రష్యాకు పెద్ద మద్దతుదారు కాదు, రష్యా తన అతిపెద్ద వినియోగదారుని కోల్పోయింది" అని వ్యాఖ్యానించారు. పుతిన్‌తో జరగబోయే శిఖరాగ్ర సమావేశానికి ముందు ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. అంతేకాకుండా, అవసరమైతే "సెకండరీ టారిఫ్‌లు" విధించడానికి వెనుకాడబోనని, అది "వినాశకరమైన" నిర్ణయం అయినప్పటికీ అమెరికా ప్రయోజనాల కోసం అమలు చేస్తామని హెచ్చరించారు.

**వాస్తవాలు**

ట్రంప్ వ్యాఖ్యలకు విరుద్ధంగా, భారత్ రష్యా నుండి చమురు కొనుగోలును తగ్గించలేదు. కెప్లెర్ నివేదికల ప్రకారం, జూలైలో భారత్ రోజుకు 16 లక్షల బ్యారెళ్ల చమురు కొనుగోలు చేయగా, ఆగస్టులో అది 20 లక్షల బ్యారెళ్లకు పెరిగింది. ఇది భారత్ తన జాతీయ ప్రయోజనాల ఆధారంగా వ్యవహరిస్తుందనే వాస్తవాన్ని స్పష్టం చేస్తుంది. రష్యా నుండి చమురు కొనుగోలు చేయడం భారత్‌కు ఆర్థికంగా లాభదాయకం. అంతేకాక, చమురు సరఫరాదారుల జాబితాలో అమెరికా ఐదవ స్థానంలో ఉంది. ఈ నేపథ్యంలో, ట్రంప్ మాటలు వాస్తవాలకు పూర్తి భిన్నంగా కనిపిస్తున్నాయి.

**- అంతర్జాతీయ సంబంధాలు, జాతీయ ప్రయోజనాలు**

ప్రతి దేశం తన జాతీయ ప్రయోజనాల ఆధారంగా విదేశాంగ విధానాన్ని రూపొందించుకుంటుంది. ముఖ్యంగా అంతర్జాతీయంగా చోటు చేసుకునే పరిణామాలు, యుద్ధాలు, ఆర్థిక పరిస్థితులు ఆయా దేశాల నిర్ణయాలపై ప్రభావం చూపుతాయి. ఈ విషయంలో భారత్ కూడా అదే చేసింది. ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో రష్యా నుండి రాయితీ ధరల వద్ద చమురు లభించడం భారత్‌కు ఒక గొప్ప అవకాశం. ఇది భారత్ తన ఇంధన భద్రతను బలోపేతం చేసుకోవడానికి, ఆర్థిక స్థిరత్వాన్ని కాపాడుకోవడానికి సహాయపడుతుంది.

**భవిష్యత్తు సవాళ్లు**

ట్రంప్ "సెకండరీ టారిఫ్‌లు" విధించే హెచ్చరిక ఒక తీవ్రమైన సవాల్. అయినప్పటికీ, అంతర్జాతీయ చట్టాలు, వాణిజ్య ఒప్పందాలను పరిగణనలోకి తీసుకుంటే అటువంటి చర్యలు అంత తేలిక కాదు. ఒకవేళ అమెరికా ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటే అది ప్రపంచ వాణిజ్య వ్యవస్థపై, ముఖ్యంగా అమెరికా ఆర్థిక వ్యవస్థపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతుంది. ప్రపంచ వాణిజ్య సంస్థ (%ఔొ%) వంటి సంస్థలు ఇటువంటి ఏకపక్ష నిర్ణయాలను తీవ్రంగా ఖండిస్తాయి.డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యలు అతని రాజకీయ ఆలోచనలకు, అమెరికా ప్రయోజనాలకు అనుగుణంగా ఉండవచ్చు. కానీ అవి వాస్తవాలను, గణాంకాలను ప్రతిబింబించడం లేదు. భారత్ వంటి దేశాలు కేవలం ఇతర దేశాల ఒత్తిళ్లకు తలొగ్గకుండా తమ జాతీయ ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇస్తూ నిర్ణయాలు తీసుకుంటాయనేది స్పష్టం. కాబట్టి, భారత్‌పై ట్రంప్ చూస్తున్న 'పగటి కలలు' ఎప్పటికీ నెరవేరవు.

# అమ్మతనం అంగడి సరుకు చేస్తున్నారా?



సంతానం పొందాలనేది ప్రతీ దంపతుల కల.. తమ ఒడిలో పిల్లలను ఆడించాలని తహతహలాడుతుంటారు. మారుతున్న జీవిన శైలి.. ఉద్యోగ, వ్యాపార ఒత్తిళ్లు, వాతావరణ పరిస్థితులు, జన్యు లోపాలు, ఇతర అంశాల కారణంగా కొంత మంది దంపతులు సంతానానికి దూరమవుతున్నారు. అయితే ఈ సమస్య ఏటేటా పెరుగుతూ వస్తుండడం ఆందోళన కలిగించే అంశమే. అయితే సంతానం పొందలేని దంపతులు దత్తత మార్గం కాకుండా ఇతర మార్గాల సంతానం కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే ఇప్పటి వరకు ఇది విజయవంతమైన ప్రక్రియ అని అంతా భావిస్తూ వచ్చారు. కానీ ఇటీవలి పరిణామాలు విస్మయానికి గురి చేస్తున్నాయి. తమ అనుకున్న సంతానం పరాయి వాళ్లు అని తేలుతుండడం జీర్ణించుకోలేకపోతున్నారు.సికింద్రాబాద్‌లోని యూనివర్సల్ సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ ఘటన మరువకముందే మేడ్చల్ జిల్లాలో మరో అక్రమ సరోగసీ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. కమర్షియల్ సరోగసీ, అక్రమ అండాల వ్యాపారం చేస్తున్న ఏడుగురు మహిళలు, ఓ పురుషుడిని పోలీసులు శు క్రవారం అరెస్ట్ చేశారు.పోలీసుల దర్యాప్తులో బయటపడిన వివరాల ప్రకారం, నిందితులు పేదింటి యువతులను లక్ష్యంగా చేసుకుని వారిని సరోగసీ, అండాల దానం చేయడానికి ప్రలోభపెడుతున్నట్లు పోలీసుల విచారణలో వెలుగు చూసింది. . వారికి కేవలం నాలుగు నుంచి ఐదు లక్షల రూపాయలు మాత్రమే ఇచ్చి, సరోగసీ ద్వారా పిల్లలు కనిపించుకునే తల్లిదండ్రుల నుంచి మాత్రం రూ. 20 లక్షల నుంచి రూ. 25 లక్షల వరకు వసూలు చేస్తున్నట్లు తేలింది. ఈ వ్యవహారంలో ప్రధాన నిందితురాలు నర్రెద్దుల లక్ష్మిరెడ్డి అలియాస్ లక్ష్మి (45), ఆమె కుమారుడు నరేందర్ రెడ్డి (23) కీలకంగా వ్యవహరిస్తున్నారని పోలీసులు తెలిపారు.

**జైలు శిక్ష పడినా మారని తీరు..**

లక్ష్మి గతంలో ముంబైలో పిల్లల అమ్మకం, అక్రమ సరోగసీ కేసులో అరెస్టయి జైలు కెళ్లారు. నేరం రుజువు కావడంతో జైలు శిక్ష కూడా అనుభవించారు. జైలు నుంచి వచ్చిన తర్వాత కూడా తన వైఖరి మార్చుకోకుండా మళ్లీ అదే తరహ నేరాలకు పాల్పడుతున్నట్లు పోలీసులు వెల్లడించారు. హైదరాబాద్‌కు తిరిగి వచ్చిన తర్వాత తన కుమారుడు, కూతురుతో కలిసి పాత పద్ధతిలోనే ఈ దందాను కొనసాగించినట్లు దర్యాప్తులో బయటపడింది.

**ఏజెంట్ల ద్వారా వివరాలు..**

సోదాల్లో లక్ష్మి ఇంటి నుంచి ప్రామిసరీ నోట్లు, బాండ్ పేపర్లు, గర్భాధారణ మందులు, హార్మోన్ ఇంజక్షన్లు పెద్దఎత్తున స్వాధీనం చేశారు. అదనంగా, పలు ఐవీఎఫ్ సెంటర్లను ఆశ్రయించిన దంపతుల వివరాలను ఏజెంట్ల ద్వారా సేకరించిన ఆధారాలు కూడా లభించాయి.


**ఆ వైద్యశాలలతో సంబంధాలు..**

లక్ష్మి హెగ్డే హాస్పిటల్‌తో పాటు అను టెస్ట్ ట్యూబ్ సెంటర్, ఈవీఎఫ్ ఐవీఎఫ్, ఫర్టి కేర్, శ్రీ ఫెర్టిలిటీ, అమూల్య ఫెర్టిలిటీ సెంటర్లతో సంబంధాలు కొనసాగించినట్లు పోలీసులు గుర్తించారు. ఈ వైద్యశాలలతో ఉన్న అనుబంధాలపై లోతుగా విచారణ చేపట్టాలని అధికారులు నిర్ణయించారు.

**చీకటి కోణాలపై మరింత దర్యాప్తు..**

ఇలాంటి అక్రమ సరోగసీ నెట్‌వర్క్‌లు పేద మహిళలను వలలో వేసుకుని తమ ప్రయోజనాల కోసం దోపిడీ చేస్తున్నాయని పోలీ సులు పేర్కొంటున్నారు. ఈ కేసు వెనుక మరెన్ని చీకటి కోణాలు ఉన్నాయో అనే అనే దానిపైనా దర్యాప్తు సాగుతోంది.

# మహిళా పొలిటీషన్స్ కు 'ఆ రోజులు' పెద్ద సవాల్ : కంగనా రనౌత్



స్టార్ హీరోయిన్ బాలీవుడ్ ను ఏలిన కంగనా రనౌత్ రాజకీయాల్లోనూ రాణిస్తున్నారు. రాజకీయాల్లోకి వచ్చిన తొలి ఎన్నికల్లో ఎంపీగా గెలిచి తన సత్తా చాటారు బాలీవుడ్ క్వీన్ కంగనా. సినిమాల్లోనే కాదు నిజ జీవితంలోనూ సవాళ్లు ఎదుర్కొవడానికి సిద్ధపడుతుంటారు. ఇక తను చేసే వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారుతుంటాయి. సంచలన వ్యాఖ్యలతో వార్తల్లో నిలుస్తుంటారు కంగనా. మహిళా సాధికారత, సామాజిక అంశాలపై తన అభిప్రాయాలను వెల్లడించే విషయం ఏ మాత్ర వెనుకాడరు. తాజాగా మహిళలు ఎదుర్కొనే ఒక సున్నితమైన సమస్యపై స్పందించారు కంగనా.

ఢిల్లీలో జరిగిన ఒక ఇంటర్వ్యూలో ఆమె రాజకీయ జీవితం, వ్యక్తిగత అనుభవాల గురించి వెల్లడించారు. మహిళలు పీరియడ్స్ సమయంలో పరిశుభ్రత కాపాడుకోవడం, ముఖ్యంగా దీర్ఘకాల ప్రయాణాలు చేసే రాజకీయ నాయకురాలిగా ఉంటే ఎంత కష్టమో వివరించారు.

**"రాజకీయాల్లో లగ్జరీలు లేవు"**

"నటిగా ఉన్నప్పుడు షూటింగ్‌లో పూర్తి సౌకర్యాలు ఉండేవని చెప్పుకొచ్చారు. కారవ్యాన్లు, స్నానం చేసే సదుపాయాలు, కావలసినంత సౌలభ్యం ఉంటుందని వెల్లడించారు. కానీ రాజకీయ పర్యటనల్లో రోజుకు 12 గంటలకు పైగా బస్సుల్లో, రోడ్ల మీద ప్రయాణించాల్సి ఉంటుందని, మధ్యలో మరుగుదొడ్లు కూడా లభించవంటూ ఇబ్బందుల గురించి చెప్పుకొచ్చారు. ఇది తన సమస్య మాత్రమే కాదని, ఇతర మహిళా ఎంపీలకు కూడా పెద్ద సమస్యే" అని ఆమె చెప్పుకొచ్చారు.

**సంప్రదాయాలపై వ్యక్తిగత అనుభవం**

మహిళలు పీరియడ్స్ సమయంలో ఆలయాల్లోకి, వంటగదిలోకి వెళ్లరాదనే నమ్మకాలపై తన అనుభవాన్ని కూడా పంచుకున్నారు. "చిన్నప్పుడు నేను కూడా ఆ నియమాలు పాటించాను. అయితే నా తల్లి ఎప్పుడూ ఇది విశ్రాంతి తీసుకోవాల్సిన సమయం అని చెప్పేది. ఆ రోజుల్లో నేను చాలా అసహనంగా ఉండేదాన్ని, ఏ పనిపట్ల ఆసక్తి ఉండేది కాదు. అందుకే వంట చేయకపోవడం, పనులు చేయకపోవడం మంచిదే" అని తెలిపారు.


**గ్రామీణ సమాజంలో ఇంకా మూఢనమ్మకాలే**

ఈ సందర్భంగా ఆమె గ్రామీణ ప్రాంతాల్లో పీరియడ్స్ చుట్టూ ఇంకా రహస్య భావజాలం, ఆధ్యాత్మిక అడ్డంకులు కొనసాగుతున్నాయని గమనించారు. "మహిళల శరీరంలో సహజంగా జరిగే ఈ ప్రక్రియను సమాజం అర్థం చేసుకోవాలి. ఈ సమయంలో మహిళలు విశ్రాంతి తీసుకునేలా వాతావరణం కల్పించాలి" అని కంగనా పిలుపునిచ్చారు.

**స్త్రీలు ఆరోగ్యంపై దృష్టి పెట్టాలి..**

మహిళల మాసిక సమస్యలను ఓపెన్‌గా చర్చించడం ద్వారా సమాజం మార్పు దిశగా అడుగులు వేయగలదని కంగనా అభిప్రాయపడ్డారు. ఈ అంశాన్ని పెద్ద ఎత్తున చర్చించేలా అవగాహన కార్యక్రమాలు జరగాలని ఆమె సూచించారు.

# ఈ సంకేతాలుంటే మీ గుండెకు ముప్పే.. ముందుగా మేలుకోండి



మన శరీరం లోపల ఏదైనా సమస్య ఉన్నప్పుడు అది బయటికి కొన్ని సూచనల రూపంలో సంకేతాలు ఇస్తుంది. ముఖ్యంగా గుండె ఆరోగ్యం బలహీనమైతే శరీరం ఇచ్చే చిన్న చిన్న మార్పులను నిర్లక్ష్యం చేస్తే పెద్ద ప్రమాదానికి దారితీయవచ్చు. గుండె సరిగా పనిచేయకపోతే రక్తప్రసరణలో ఆటంకాలు కలుగుతాయి. దీని ప్రభావం నేరుగా శ్వాస, అలసట, శరీర కదలికలపై పడుతుంది. వైద్య నిపుణుల సూచనల ప్రకారం గుండె బలహీనంగా ఉన్నప్పుడు కనిపించే కొన్ని ముఖ్య సంకేతాలు ఇవి.

**1. తరచూ శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది**

సాధారణ పనులు చేస్తున్నప్పటికీ శ్వాస ఆడకపోవడం, మెట్లు ఎక్కినప్పుడు లేదా నడిచినప్పుడు గాలి ఆడకపోవడం గుండె బలహీనత సంకేతం కావచ్చు.

**2. చేతులు, కాళ్ల వాపు**

గుండె బలహీనమై రక్తప్రసరణలో అంతరాయం కలిగితే శరీరంలోని ద్రవాలు నిల్వ అవుతాయి. దీంతో కాళ్లు, పాదాలు, చేతులు వాపు వస్తాయి.

**3. తరచూ అలసట**

చిన్న పనులు చేసినా శరీరం బలహీనంగా అనిపించడం, శక్తి తగ్గిపోవడం గుండె సరిగా పని చేయకపోవడానికి సూచన కావచ్చు.

**4. ఛాతిలో బరువు లేదా నొప్పి**

ఛాతీలో బరువుగా అనిపించడం, ఒత్తిడి కలగడం, కొన్నిసార్లు నొప్పి రావడం గుండె సంబంధిత సమస్యలకు సంకేతమని వైద్యులు చెబుతున్నారు.

**5. రాత్రి నిద్రలో ఇబ్బంది**

పడుకునే సమయంలో ఊపిరి ఆడకపోవడం, దగ్గు రావడం, నిద్ర లేచి కూర్చోవాల్సి రావడం గుండె బలహీనతను సూచిస్తుంది.

**6. గుండె వేగం అసాధారణంగా మారడం**

కొన్నిసార్లు గుండె వేగంగా కొట్టుకోవడం, కొన్నిసార్లు నెమ్మదిగా దడపడం వంటి పరిస్థితులు గుండె బలహీనంగా ఉన్నప్పుడు తరచూ కనిపిస్తాయి.

**ఎప్పుడు డాక్టర్‌ను సంప్రదించాలి?**

ఈ లక్షణాలు తరచుగా కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించడం అవసరం. గుండె బలహీనతను ప్రారంభ దశలో గుర్తిస్తే మందులు, జీవనశైలిలో మార్పులు చేసుకోవడం ద్వారా పరిస్థితిని నియంత్రించవచ్చు.

**జాగ్రత్తలుజి**

సరైన ఆహారం, క్రమం తప్పని వ్యాయామం, మితమైన నిద్ర, మానసిక ఒత్తిడిని అధిగమించడం

# రష్యా, చైనా, భారత్ ఒక్కటైతే.. అమెరికాకు ప్రమాదమే..

అమెరికా మాజీ జాతీయ భద్రతా సలహాదారు జాన్ బోల్టన్, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనుసరించిన విదేశీ విధానాలపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ముఖ్యంగా భారతదేశంపై విధించిన వాణిజ్య సుంకాలు అమెరికాకు వ్యూహాత్మకంగా ఎంత ప్రమాదకరమో ఆయన స్పష్టం చేశారు. ఈ నిర్ణయాలు రష్యా, చైనా, భారతదేశాలను ఒక కూటమిగా దగ్గర చేస్తాయని, ఇది అమెరికాకు భారీ నష్టం కలిగిస్తుందని ఆయన హెచ్చరించారు.

**-భారత్‌పై సుంకాల వెనుక కారణం**

రష్యా నుంచి చమురు దిగుమతి చేసుకుంటున్న కారణంగా భారతదేశంపై అమెరికా 25 శాతం అదనపు సుంకం విధించింది. కానీ, రష్యా చమురును భారీగా కొనుగోలు చేస్తున్న చైనాపై మాత్రం ఎలాంటి సుంకాలూ విధించకపోవడంపై బోల్టన్ అన్యాయమని మండిపడ్డారు. ఈ పక్షపాత వైఖరి భారత్‌లో తీవ్ర అసంతృప్తికి కారణమైందని ఆయన వెల్లడించారు.

**-వ్యూహాత్మక ప్రమాదం: మోస్కో, బీజింగ్, ఢిల్లీ**

బోల్టన్ తన వ్యాఖ్యలలో ఒక ముఖ్యమైన విషయాన్ని ప్రస్తావించారు: "మాస్కో, బీజింగ్, ఢిల్లీ ఒక్కటైతే అమెరికాకు వ్యూహాత్మకంగా భారీ నష్టం జరుగుతుంది." భారత్‌పై సుంకాలు విధించడం వల్ల ఈ మూడు దేశాల మధ్య సంబంధాలు మరింత బలోపేతం అవుతాయని, ఇది ట్రంప్ ప్రభుత్వం చేసిన అతి పెద్ద పొరపాటని ఆయన అభిప్రాయపడ్డారు. రష్యా, చైనా, భారత్ మధ్య సంబంధాలు ఇప్పటికే అమెరికాకు ఆందోళన కలిగిస్తున్నాయని బోల్టన్ గుర్తు చేశారు. గతంలో పుతిన్ భారత్ పర్యటన, ప్రధాని మోదీ చైనా పర్యటనలు ఈ ఆందోళనలను మరింత పెంచాయని ఆయన పేర్కొన్నారు.

**-భవిష్యత్ సవాళ్లు**

రష్యా అధ్యక్షుడు పుతిన్ త్వరలో భారత్‌ను సందర్శించనుండటం, అదే విధంగా ప్రధాని మోదీ షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సమావేశానికి హాజరవుతుండటం వంటి పరిణామాలు అమెరికాకు కొత్త వ్యూహాత్మక సవాళ్లను సృష్టిస్తాయని బోల్టన్ స్పష్టం చేశారు.

ట్రంప్ విధించిన వాణిజ్య సుంకాలు భారతదేశాన్ని అమెరికా నుంచి దూరం చేసి, చైనా-రష్యా వైపు మరింత దగ్గర చేసే అవకాశాలు ఉన్నాయని జాన్ బోల్టన్ గట్టిగా హెచ్చరించారు. ఈ నిర్ణయాలు అమెరికా ప్రపంచ నాయకత్వానికి ప్రమాదకరమని ఆయన అన్నారు.

CK చంద్రకాంత్ NEWS తెలుగు దినపత్రిక

# ఇన్సులినంటే భయమేల?

***సమస్య: మా అమ్మకు 72 ఏళ్లు. పదేళ్లుగా మధుమేహం ఉంది. ఇటీవల రక్త పరీక్ష చేస్తే గ్లూకోజు చాలా ఎక్కువగా ఉంది. హెచ్‌బీఏ1సీ 14 ఉన్నట్టు తేలింది. డాక్టర్ ఇన్సులిన్ తీసుకోవాలని సూచించారు. కానీ ఇంజెక్షన్ అంటే బాగా భయపడుతోంది. దీన్ని పోగొట్టేదెలా? ఒకవేళ ఇంజెక్షన్‌కు అంగీకరిస్తే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?***

సలహా: ఎలాగోలా మీ అమ్మగారిని ఒప్పించటమే శ్రేయస్కరం. మాత్రలతో ఫలితం కనిపించకపోవటం వల్లనే డాక్టర్ ఇన్సులిన్ సూచించి ఉంటారు. గ్లూకోజు నియంత్రణకు ఇదే మంచి మార్గం. లేకపోతే గుండె, కళ్లు, కిడ్నీల వంటి కీలక అవయవాలు దెబ్బతినే ప్రమాదముంది. మధుమేహానికి వాడే గ్లిఫ్లోజైన్, గ్లిప్టిన్, గ్లుటైడ్ల వంటి మందులు పరోక్షంగా రక్తంలో గ్లూకోజు తగ్గేలా చేస్తాయి. ప్రత్యక్షంగా తగ్గించేది ఇన్సులిన్ ఒక్కటే. మధుమేహ మందులన్నీ క్లోమగ్రంథి నుంచి ఇన్సులిన్ వేగంగా విడుదలయ్యేలా చేయటం లేదా ఇన్సులిన్‌కు కణాలు స్పందించే స్వభావాన్ని పెంచటం ద్వారా గ్లూకోజు తగ్గటానికి తోడ్పడతాయి. అదే నేరుగా ఇన్సులిన్ తీసుకుంటే ఎక్కువ ఫలితం కనిపిస్తుంది కదా. ఇది కణాల చుట్టూరా ఉండే ద్రవంలో కలిసి నేరుగా ప్రభావం చూపుతుంది. కాకపోతే దీన్ని ఇంజెక్షన్ రూపంలో తీసుకోవాల్సి రావటమే సమస్య. రోజుకు రెండు సార్లయినా తీసుకోవాల్సి ఉంటుంది. దీనికే చాలామంది భయపడుతుంటారు. సూది గుచ్చుకుంటే నొప్పి పుడుతుందని వెనకాడుతుంటారు. నిజానికి ఇన్సులిన్ ఇంజెక్షన్ సూది చిన్నగా, సన్నగా ఉంటుంది. ఇప్పుడు కొత్తరకం సూదులు చాలా వచ్చాయి. 28 నుంచి 32 నంబరు వరకూ ఉన్నాయి. నంబరు ఎంత పెరిగితే అంత సన్నవని చెప్పుకోవచ్చు. సూదుల మీద సిలికాన్ పూత ఉండటం వల్ల నునుపుగా, మెత్తగానూ ఉంటాయి. ఇవి 4 మి.మీ. నుంచి 12 మి.మీ. పొడవే ఉంటాయి. అందువల్ల ఎంత గట్టిగా గుచ్చినా కండరం, ఎముకకు తాకవు. చర్మం పైపొరకే పరిమితమవుతాయి. గుచ్చుకున్న సంగతీ పెద్దగా తెలియదు. చీమ కుట్టినట్టు అనిపించొచ్చు. కడుపు వద్ద అయితే అసలు సూది తీసుకున్నట్టయినా తెలియదు. మన భారతీయుల్లో తొడ, భుజం వద్ద కొవ్వు పదార్థం తక్కువ. స్పర్శజ్ఞానం ఎక్కువ. అందువల్ల సూదిని పొడిచినప్పుడు కండరం, నాడులు తగులుతాయి. కండరంలోకి ఇన్సులిన్ వెళ్తే కరిగిపోయి, తక్కువసేపే పనిచేస్తుంది. సూది నాడులకు తగిలితే గుచ్చుకున్నట్టు తెలుస్తుంది. అదే పొట్ట భాగంలోనైతే కొవ్వు ఎక్కువగా ఉంటుంది. స్పర్శను తెలియజేసే నాడుల చివర్లు అంతగా ఉండవు. కాబట్టి సూదిని గుచ్చినా పెద్దగా తెలియదు. పొట్ట మీద రెండు వేళ్లతో చర్మాన్ని పట్టి, నొక్కినప్పుడు మధ్య భాగం తాత్కాలికంగా మొద్దుబారుతుంది. అక్కడ స్పర్శ తెలియదు. సూది గుచ్చుకున్నట్టు అనిపించదు. మీ అమ్మగారిని డాక్టర్ దగ్గరికి తీసుకెళ్తే ఇంజెక్షన్ ఇచ్చి చూపుతారు. ఎలా తీసుకోవాలో నేర్పిస్తారు. కాబట్టి తానే తీసుకోవటానికి అంగీకరించొచ్చు.

నడుం చుట్టూ ఉండే చర్మం పొర, పిరుదులకూ ఇన్సులిన్ తీసుకోవచ్చు. కాకపోతే దీనికి ఇతరుల సాయం కావాలి. ఇంజెక్షన్ తీసుకోవటానికి కష్టపడే పెద్దవాళ్లకిది అనువు కూడా. సూదిని చూడరు కాబట్టి పెద్దగా తెలియదు.

సూదిని ఏటవాలుగా గుచ్చితే నొప్పి పుడుతుంది. కాబట్టి నిట్ట నిలువుగా (90 డిగ్రీల కోణంలో) గుచ్చాలి. ఒక సూదిని మూడు రోజుల వరకూ లేదా సిలికాన్ పూత గరుకుగా అయ్యేంతవరకూ వాడు కోవచ్చు. ఎవరి సూదిని వారే వాడుకుంటారు కాబట్టి దాన్ని స్పిరిట్‌తో గానీ వేడి నీటితో గానీ శుభ్రం చేయొద్దు. అలా చేస్తే సిలికాన్ పూత కరిగిపోతుంది. అలాగే వేలితో అంటుకోకూడదు, కింద పడేయ కూడదు. ఇంజెక్షన్ తీసుకున్నాక సూదిని దాని గొట్టంలో జాగ్రత్తగా పెట్టి, భద్రపరచుకోవాలి. ఇంజెక్షన్ తీసుకున్నాక రుద్దకూడదు. రుద్దితే ఇన్సులిన్ త్వరగా లోపలికి వెళ్తుంది. ఒకవేళ రక్తం చుక్క వస్తే దూదితో అద్దితే సరిపోతుంది.

ఎప్పుడూ ఒకటే చోట కాకుండా వేర్వేరు చోట్ల ఇంజెక్షన్ తీసుకోవాలి. ఒకటే చోట ఎక్కువసార్లు తీసుకుంటే అక్కడ కొవ్వు పదార్థం పెరిగి, కాయలా తయారవుతుంది.

# కంటి చూపును కాపాడే ఆహారాలు ఇవి..!

## చేపలు, కోడిగుడ్లు మంచివి

## క్యారెట్లు, పాలకూర, బాదం గింజలు తీసుకోవచ్చు

## వీటిల్లో కంటిని కాపాడే ఇంగ్రెడియంట్లు

సర్వేంద్రియానాం నయనం ప్రధానం. మన శరీరంలో కళ్లకు ప్రాధాన్యం ఎంతో ఉంటుంది. కావాల్సిన పోషకాలు అందేలా చూసుకుంటే చాలు.. కంటి చూపును జాగ్రత్తగా కాపాడుకోవచ్చు. అలాగే, కంటి నరాలపై ఒత్తిడి లేకుండా చూసుకోవాలి. మధుమేహం, బీపీ ఉన్న వారు వాటిని నియంత్రణలో పెట్టుకుని, పోషకాహారం అందించడం ద్వారా కంటిచూపు దెబ్బతినకుండా చూసుకోవచ్చు. పోషకాలంటే విటమిన్ ఏ, ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్స్ అందించాలి.

కంటి చూపు ఎందుకు తగ్గుతుంది? అనే దానికి వయసు పెరగడం ఒక కారణం. ఫోన్లు, కంప్యూటర్ల స్క్రీన్లను గంటల తరబడి చూస్తుంటే కంటికి విశ్రాంతి తగ్గి, నష్టం జరుగుతుంది. ఇవి కాకుండా ఒత్తిడి, పోషకాల లేమితోనూ కంటి చూపు మసకబారుతుంది.

**చేపలు**

కంటికి చేపలు ఎంతో మంచి చేస్తాయి. చేపల్లోనూ సాల్మన్ రకం మంచివి. వీటిల్లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా లభిస్తాయి. ఇవి ఆరోగ్యకరమైన కొవ్వులు. కనుక ఇవి చెడు కొవ్వులను తగ్గిస్తాయి. కళ్లు పొడిబారిపోకుండా, రెటీనాకు మేలు చేస్తాయి.

**బాదం గింజలు**

ఆల్మండ్స్ లో విటమిన్ ఈ తగినంత ఉంటుంది. ఇది కంటికి రక్షణనిస్తుంది. వయసు మీరడం వల్ల వచ్చే మాక్యులర్ డీజనరేషన్ నుంచి కాపాడుతుంది. అయితే, రోజులో బాదం గింజలను ఎక్కువ కాకుండా తీసుకోవాలి. అంటే ఒకేసారి మితిమీరి తినకూడదు.

**గుడ్లు**

కోడి గుడ్లలో విటమన్ ఏ, లూటిన్, జియాక్సాంతిన్, జింక్ ఉంటాయి. విటమిన్ ఏ కంటి



కార్నియాకు ఎంతో అవసరం. కంటిలో కనిపించే ఉపరితలాన్ని కార్నియాగా పేర్కొంటారు. లూటిన్, జియాక్సాంతిన్ కంటికి సమస్యలు రాకుండా రక్షణనిస్తాయి. రెటీనా ఆరోగ్యానికి జింక్ సాయపడుతుంది.

లూటిన్, జియాక్సాంతిన్ ను మన శరీరం తయారు చేసుకోలేదు. పాలకూరలోనూ ఇవి లభిస్తాయి.

**క్యారెట్లు**

క్యారెట్లలోనూ విటమిన్ ఏ పుష్కలంగా లభిస్తుంది. పైన చెప్పుకున్న ప్రయోజనాలకు అదనంగా, ఇన్ఫెక్షన్ల నుంచి కూడా విటమిన్ ఏ రక్షణనిస్తుంది.

నానబెట్టిన బాదం గింజలను రోజూ ఉదయం తినాలి

పొద్దున్నే నిమ్మరసం కలిపిన నీరు తాగాలి

స్ట్రెచింగ్ వ్యాయామాలతో నూ మంచి ఫలితాలు



# ఇలా చేస్తే.. జీర్ణక్రియకు తిరుగుండదు!

నేడు మారిన జీవనశైలి వల్ల ఎంతో మంది జీర్ణ సంబంధిత సమస్యలను ఎదుర్కొంటున్నారు. మన జీర్ణ వ్యవస్థ శరీరానికి కావాల్సిన ముఖ్యమైన పోషకాలను సంగ్రహిస్తుంది. వ్యర్థాలను తొలగిస్తుంది. నోటి నుంచి పేగుల వరకు ఈ వ్యవస్థకు ఎంతో ప్రాధాన్యం ఉంది. కడుపులో అసౌకర్యం, జీర్ణ సమస్యలతో తిన్నది వంటికి కూడా పట్టదు. బరువు తగ్గుతారు. ఈ సమస్యల నుంచి బయట పడేందుకు, జీర్ణశక్తిని పెంచుకునే ఉపాయాలు ఉన్నాయి.

**బాదం గింజలు**

బాదం గింజల్లో మంచి పోషకాలు ఉంటాయని తెలిసిందే. విటమిన్ ఈ, మెగ్నీషియం, మాంగనీస్, కాపర్, ప్రొటీన్, ముఖ్యమైన కెమికల్స్, ఫ్లావనాయిడ్, మినరల్స్ ఉంటాయి. మంచి కొలెస్ట్రాల్ కు కారణమవుతుంది. చెడు కొలెస్ట్రాల్, రక్తపోటును తగ్గిస్తుంది. దీంతో గుండె కు కూడా రక్షణ ఏర్పడుతుంది. అమెరికన్ జర్నల్ ఆఫ్ క్లినికల్ న్యూట్రిషన్ లో ప్రచురితమైన తాజా అధ్యయనం ఫలితాల ప్రకారం.. ప్రతి రోజూ బాదం తినడం వల్ల బ్యుటిరేట్ సింథసిస్ ప్రక్రియ మెరుగుపడుతుందని తెలిసింది. ఇది షార్ట్ చైన్ ఫ్యాటీ యాసిడ్. దీనివల్ల పేగుల ఆరోగ్యం బలపడుతుంది. పైగా బాదంలో ఉండే ఫైబర్ కూడా జీర్ణవ్యవస్థకు మంచి చేస్తుంది.

**నిమ్మరసం కలిపిన నీరు**

మనలో ఎక్కువ మందికి ఉదయం నిద్ర లేవగానే టీ లేదా కాఫీ తాగే అలవాటు ఉంటుంది. కానీ దీనికి బదులు నిమ్మరసం కలిపిన నీరు తాగి చూడండి. ఇది జీర్ణ వ్యవస్థకు ప్రేరణనిస్తుంది. కడుపుబ్బరం, కడుపులో మంట నుంచి ఉపశమనం లభిస్తుంది. ఎందుకంటే నిమ్మరసం కడుపులోకి వెళ్లిన తర్వాత అక్కడి నుంచి టాక్సిన్లను బయటకు పంపిస్తుంది. నిమ్మలో ఉండే అసిడిటీ జీర్ణ రసాలను ఉత్పత్తయ్యేలా చేస్తుంది. దీంతో తీసుకున్న ఆహారం కూడా చక్కగా జీర్ణమవుతుంది.

**వ్యాయామం**

ఉదయం వేళ వ్యాయామం మరో ముఖ్యమైన అంశం. స్ట్రెచింగ్ వ్యాయామాలు చేయాలి. యోగా చేసుకోవచ్చు. రక్త ప్రసరణ పెరిగేలా వేగంగా నడవడం, ఏరోబిక్ వ్యాయామాలు, లేదంటే కాళ్లూ, చేతులను కదిలించేవి అయినా చేసుకోవచ్చు. దీనివల్ల కూడా జీర్ణశక్తి బలపడుతుంది. ముక్కు ద్వారా దీర్ఘ శ్వాస తీసుకుని నోటి ద్వారా విడుదల చేసేదీ అనుసరించొచ్చు.

# బన్నీ, షారుఖ్ మల్టీస్టారర్.. అసలు జరిగే పనేనా?




ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలో టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, బాలీవుడ్ బాద్ షా షారుఖ్ ఖాన్ కు ఎలాంటి క్రేజ్ ఉందో అందరికీ తెలిసిందే. ఇద్దరూ ఇప్పటికే తమ టాలెంట్ తో వేరే లెవెల్ ఫ్యాన్ బేస్ సంపాదించుకున్నారు. బాక్సాఫీస్ వద్ద వివిధ సినిమాలతో బ్లాక్ బస్టర్ హిట్స్ అందుకున్నారు. తమ సత్తా ఏంటో చూపించారు. ఇటీవల పుష్ప సినిమాకు అల్లు అర్జున్ జాతీయ చలనచిత్ర అవార్డుల్లో ఉత్తమ నటుడిగా ఎంపికయ్యారు. షారుఖ్ ఖాన్ కూడా జవాన్ చిత్రానికి ఉత్తమ నటుడిగా అవార్డును సొంతం చేసుకున్నారు. ఇప్పుడు ఇద్దరూ తమ అప్ కమింగ్ చిత్రాలతో బిజీగా ఉన్నారు. ప్రేక్షకులను మరోసారి ఓ రేంజ్ లో అలరించేందుకు కూడా రెడీ అవుతున్నారు.ఇప్పుడు బన్నీ, షారుఖ్ తో మల్టీస్టారర్ ప్లాన్ జరుగుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. కన్నడ ప్రముఖ నిర్మాణ సంస్థ హెూంబలే ఫిల్మ్స్ ప్లాన్ చేస్తున్నట్లు టాక్ వినిపిస్తోంది. అయితే కొంతకాలంగా పాన్ ఇండియా చిత్రాలతో హెూంబలే దూసుకుపోతున్న విషయం తెలిసిందే. లైనప్ లో కూడా భారీ ప్రాజెక్టులు చేర్చుకుని సత్తా చాటాలని చూస్తోంది. అందులో భాగంగానే ఇప్పుడు అల్లు అర్జున్, షారుఖ్ ఖాన్ మూవీ కోసం స్కెచ్ గీస్తున్నట్లు టాక్ వినిపిస్తోంది.



ప్రముఖ దర్శకుడు ప్రశాంత్ నీల్ దర్శకత్వం వహించనున్నారని తెలుస్తోంది. ఆయన ఇప్పటికే హెూంబలే బ్యానర్ పై కేజీఎఫ్ 1-2, సలార్ సినిమాలు తీశారు. త్వరలో సలార్-2ను కూడా ఆయనే రూపొందించనున్నారు.ఇప్పుడు మల్టీస్టారర్ ప్రాజెక్టు ప్రారంభం దశలోనే ఉందని సమాచారం. కార్యరూపం దాల్చితే మాత్రం భారతీయ చలనచిత్ర చరిత్రలో అత్యంత ప్రతిష్టాత్మకమైన నటుడు-దర్శకుల కాంబినేషన్ అవుతుందని చెప్పడంలో ఎలాంటి డౌట్ అక్కర్లేదు. యాక్షన్ డ్రామాగా మూవీ ఉండనుందని టాక్ వస్తున్నా, ఎలాంటి అధికారిక ప్రకటన లేదు.అదే సమయంలో పుష్ప సిరీస్ చిత్రాలతో అల్లు అర్జున్ పాన్ ఇండియా లెవెల్ లో క్రేజ్ సంపాదించుకున్నారు. ఇప్పుడు స్టార్ డైరెక్టర్ అట్లీతో నెవ్వర్ బిఫోర్ బడ్జెట్ తో ఓ సినిమా చేస్తున్నారు. ఆ తర్వాత కూడా భారీ సినిమాలకే బన్నీ ఓకే చెప్పనున్నట్లు తెలుస్తోంది. దీంతో స్క్రిప్ట్ ఆకర్షణీయంగా ఉంటే తప్ప మల్టీస్టారర్ కు గ్రీన్ సిగ్నల్ ఇవ్వరు. మరోవైపు, ప్రాజెక్టుల ఎంపికలో షారుఖ్ కూడా స్ట్రాంగ్ గా ఆలోచిస్తున్నారు. హై ప్రొఫైల్ సినిమాల్లో నటించేలా చూసుకుంటారు. ఇప్పుడు అసాధారణ కథ అయితేనే ఆయన కూడా ఓకే చెప్పే అవకాశం లేదు. దీంతో ఆ సినిమా కార్యరూపం దాల్చుతుందో లేదో.. అసలు ఇదంతా నిజమో లేక ఊహాగానామో అనేది వేచి చూడాలి.

సర్దార్ 2 కుమారుడు రోష్ని వాలియా ట్రెండీ ఫ్యాషన్ ఎంపికలతో ఆకట్టుకున్నారు.



'దమ్ దమ్' మ్యూజిక్ వీడియో నుండి జాక్వెలిన్ ఫెర్నాండెజ్ యొక్క ఇష్టమైన క్షణం

# బికినీ కంటే ఘాటుగా దివి స్టన్నింగ్ లుక్!

టాలీవుడ్‌లో గ్లామర్‌తో పాటు అటిట్యూడ్‌కి కూడా ఓ రేంజ్ క్రేజ్ తెచ్చుకున్న యంగ్ బ్యూటీ దివి వాద్య. బిగ్‌బాస్ షోతో పాపులర్ అయిన ఈ గ్లామరస్ బ్యూటీ ఆ తర్వాత సినిమాలు, ఫ్యాషన్ షోస్, వెబ్ కంటెంట్‌తో మంచి హైప్ తెచ్చుకుంది. ముఖ్యంగా సోషల్ మీడియాలో దివి చేసే ఫోటోషూట్లు తరచూ వైరల్ అవుతూ ఉంటాయి. తాజాగా బాలి ట్రిప్‌లో ఆమె వేసుకున్న గ్రీన్ డ్రెస్‌లో ఆమె పెట్టిన ఫోటోలు ఇప్పుడు ఇంటర్నెట్‌లో హీటెక్కిస్తున్నాయి. గ్రీన్ మల్టీషేడెడ్ డిజైనర్ అవుట్‌ఫిట్‌లో దివి చేసిన ఈ ఫోటోషూట్ గ్లామర్, నేచురల్ వాతావరణం కలబోతగా ఆకట్టుకుంటోంది. ఫీల్డ్ బ్యాక్‌డ్రాప్ మధ్యలో ఆ డ్రెస్‌లో ఆమె చలాకీగా ఇచ్చిన పోజులు అందాన్ని ఓ కొత్త కోణంలో చూపిస్తున్నాయి. తళతళలాడే స్కిన్ టోన్, లాంగ్ హెయిర్, సింపుల్ మేకప్‌తో దివి ఇచ్చిన అటిట్యూడ్ కూడా ఈ లుక్స్‌కు హైలైట్ అయ్యింది. ఈ గ్లామరస్ లుక్ బికినీకి ఏమాత్రం తీసిపోనిది అని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు.

దివి కెరీర్ విషయానికి వస్తే, మోడలింగ్ ద్వారా తన ప్రయాణాన్ని ప్రారంభించిన ఈ బ్యూటీ, బిగ్‌బాస్ షో ద్వారా మాస్ ఆడియెన్స్‌కి పరిచయమైంది. ఆ తర్వాత 'ఎటిఎం', 'రుద్రంగి' వంటి సినిమాల్లో సపోర్టింగ్ రోల్స్ చేసింది. అయితే ఆమె అందానికి టాలీవుడ్‌లో ఇంకా అంతగా క్లిక్కయ్యే రోల్స్ రాలేదనే కామెంట్స్ వినిపిస్తున్నాయి. కానీ సోషల్ మీడియాలో మాత్రం ఆమె క్రేజ్ రెట్టింపైపోతోంది.

ఈ మధ్యకాలంలో దివి ఓటీటీ ప్లాట్‌ఫార్మ్‌లపై కూడ కొన్ని వెబ్ షోస్, షార్ట్ ఫిలిమ్స్‌లో నటిస్తోంది. ట్రెడిషనల్ నుండి ట్రెండీ ఫ్యాషన్ వరకూ ఆమె ఫోటోషూట్లు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. గ్లామర్‌తో పాటు క్యారెక్టర్ నెరేటివ్ ఉన్న పాత్రలపై దివి ఆసక్తిగా ఉంది. తనను నటిగా నిరూపించుకోవాలన్న ఆతృత ఆమె పనితనంలో స్పష్టంగా కనిపిస్తోంది.

